LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM

Visit Internet Edition @ www.zaminryot.com "e-mail : editor@zaminryot.com"

జమీన్‌రైతు

D.R. UTTHAMA ★★★ HOTEL

డి.ఆర్. ఉత్తమలో
విందుల వసంతం

- వెజిటేరియన్ భోజనం Rs. 59/-
- నాన్ వెజిటేరియన్ భోజనం Rs. 74/-
- ప్రతి ఆదివారం నెల్లూరు స్పెషల్ వుడ్‌తో బఫే లంచ్ రూ. 160/- లకే (అన్ని టార్క్‌లతో కలిపి).

Signature Club Members only avail 20% Discount.

Phones : 317777 - 10 Lines

స్థానికుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు సంపుటి : 73 సంచిక : 26 28.6.2002 శుక్రవారం 12 పేజీలు విడిప్రతి : రూ.3.00లు జీవప్రదాత : నెల్లూరు శ్రీరాములు

కృతిమించుతున్న తెలుగు నేతల టెండర్ దౌర్జన్యాలు

నెల్లూరులో రాయలసీమ తరహా రౌడీరాజ్యం నెలకొల్పడానికి మంత్రి, ఎమ్మెల్యేల అనుచరులు ప్రయత్నిస్తున్నారు. ఈ దుర్మార్గాన్ని మొగ్గలోనే తుంచివేయడం పోలీసుల బాధ్యత

నెల్లూరు జిల్లాలో ఒక కొత్త సంస్కృతి ప్రవేశ పెడుతున్నారు తెలుగు నేతలు; రాజకీయ దౌర్జన్యంతో కాంట్రాక్ట్ పనులు స్వాధీనం చేసుకునే దుర్మార్గపు సాంప్రదాయానికి శ్రీకారం చుడుతున్నారు. కడప, కర్నూలు వంటి రాయలసీమ జిల్లాల ఫ్యాక్షన్ నేతలు టెండరు దౌర్జన్యాలతో కోట్లకు పడగలెత్తడం చూసి మన వారికీ నోరు వూరుతున్నది. జిల్లా మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఉదయగిరి ఎమ్మెల్యే విజయ రామిరెడ్డి, మునిసిపల్ ఛైర్మన్ అనూరాధల అనుచరగణం ఈ దారి దోపిడీ విద్యలో ప్రావీణ్యం సంపాదిస్తున్నారు. తెలుగు గంగ, రోడ్లు భవనాలు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగాలు వీరికి కార్యస్థానాలుగా మారుతున్నాయి.

మొన్న సోమవారం ప్రధానమంత్రి సడక్ గ్రామీణ యోజన పథకం క్రింద ఐదు కోట్ల 96లక్షల రూపాయల విలువైన నాలుగు పనులకు టెండర్లు పిలిచారు. పంచాయతీరాజ్ విభాగం క్రింద ఈ పనులు చేపట్టాలి. అయితే జిల్లా మంత్రి అనుచర పాదరేణువు కమలాకరరెడ్డి, అనురాధ గారి ముఖ్య సలహాదారుడైన ఒక కౌన్సిలర్ అన్న తిరుపతి స్వామి, ఎమ్మెల్యే విజయరామిరెడ్డి అన్న - కల్సి టెండర్లు దాఖలు చేయడానికి వచ్చిన కాంట్రాక్టర్లందరినీ బెదరించడం మొదలు పెట్టారట. ఈ పనులు తమకు కావాలని, ఎవరైనా తమ మాట ధిక్కరించి టెండర్ వేస్తే మర్యాదగా వుండదని హెచ్చరికలు చేశారట. దాదాపు యాభై మంది రౌడీ మూకను ఎస్ఇ ఆఫీసు ప్రాంగణంలో మోహరించారట. అయితే కొందరు కాంట్రాక్టర్లు వారి బెదరింపులు లెక్క చేయకుండా తమ టెండర్లు పెట్టెలో వేశారు. దీనికి ఆగ్రహించిన తిరుపతిస్వామి ఆ పెట్టెలో నీళ్లు పోసేశాడు. ఈ దౌర్జన్యమంతటిని మౌనంగా చూస్తుండి పోయారు ఎస్ఇ, ఇఇ తదితర అధికారులు రెండు రోజులు తర్వాత టెండర్లు రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. తమ కార్యాలయం రౌడీ మూక ముట్టడిలో వుందని ఆ ఇంజనీర్లు పోలీసుకు ఫిర్యాదు చేశారని, అయితే మంత్రి అనుచరులమీద ఈగ వాలితే తమ ఒంటి మీద బదలీ వాతలు తేలుతాయనే భయంతో పోలీసులు ఆ ఫిర్యాదు తమకు చేరనట్లే వదిందారని వినికిడి.

ఉదయగిరి పరిధిలోకి వచ్చే దేవాట్టి పల్లి - జడదేవి కొత్తపల్లి రోడ్డు నిర్మాణం (కోటి 56లక్షలు), మర్రిపాడు, దుత్తలూరు రోడ్డు నిర్మాణాలు (కోటి 52లక్షలు) ఎమ్మెల్యే విజయరామిరెడ్డి సోదరుడికి; చిట్టమూరు - వాకాడు రోడ్డు పని తిరుపతిస్వామికి; కేంద్ర మంత్రి వెంకయ్యనాయుడు స్వగ్రామం మంగలగుంట - కసుమూరు రోడ్డు పని (కోటి 27లక్షలు) కమలాకరరెడ్డికి పంపకమైనదట.

కొరవ 7వ పేజీలో

వెంకయ్యనాయుడు ఎదుగుదల ఎంత ఆశ్చర్యకరం?

దేశ రాజకీయాలలో మన వెంకయ్యనాయుడు ప్రభావం, పలుకుబడి అనూహ్యంగా పెరిగి పోతున్నాయి. బిజెపి ద్వితీయ శ్రేణి నాయకత్వంలో ప్రథముడిగా పరిగణింపబడుతున్నారాయన. వాజ్‌పాయి, అద్వానీల తర్వాత పార్టీలో ఏ కీలక బాధ్యతకు ఎంపిక జరపాల్సి వచ్చినా వెంకయ్య నాయుడు పేరు ప్రముఖంగా ప్రస్తావనకు రావడం జరుగుతున్నది. సుష్మాస్వరాజ్, ప్రమోద్ మహాజన్, వెంకయ్యనాయుడు ఒకే శ్రేణికి చెందిన వారిగా గుర్తింపు పొందుతున్నారు. ఇప్పుడు జానా కృష్ణమూర్తి స్థానంలో పార్టీ జాతీయ అధ్యక్షత విషయంలోను వీరి ముగ్గురి పేర్లే ప్రచారంలోకి వస్తున్నాయి. నాకు వద్దంటే వద్దు ఈ పదవి అని వెంకయ్య నాయుడు మొత్తుకుంటున్నా ఆయన పేరు మాత్రం చర్చలోకి వచ్చేస్తున్నది. ఇది వరకు కూడా పార్టీ అధ్యక్షత ఇవ్వబూపారాయపకు; ఏదో సాకు చూపి తప్పించుకున్నాడు అప్పుడు; ఇప్పుడు మళ్లీ అదే చరిత్ర పునరావృతమౌతున్నది.

పార్టీ అధ్యక్షత అంటే ముళ్ల కిరీటం. హోదా గొప్పదే, కాని బాధ్యతలు అపరిమితం. అందులోనూ కొద్ది నెలల్లో 10 రాష్ట్రాల శాసనసభలకు ఎన్నికలు జరగబోతున్నాయి. అందులో మహారాష్ట్ర వంటి ముఖ్యమైన రాష్ట్రాలున్నాయి. వాటిలో బిజెపి గెలవడం చాలా కష్టం. పార్టీ అధ్యక్షత స్వీకరిస్తే పార్టీని గెలిపించే బాధ్యత తీసుకోవాలి. ఇంత స్వల్ప వ్యవధిలో అది అసాధ్యం. వాజ్‌పాయి, అద్వాని ప్రభుత్వంలో తలమానికలుగా వుండడంతో పార్టీ పెత్తనానికి సరైన వారు లేకుండా పోయారు. బిజెపి పేరుకు కార్యకర్తల బలం కల్గిన పార్టీ అనే కాని; అద్వాని, వాజ్‌పాయిల వ్యక్తిగత ఛరిస్మాతోనే గత రెండు మూడు దశాబ్దాలుగా మనుగడ సాగిస్తున్నది. వారు లేకుండా ఆ పదవిలో ఎవరిని పెట్టినా ఉపయోగం కన్పించడం లేదు. ఈ నేపథ్యంలో కొత్త తరం నేతలను పార్టీకి పరిచయం చేయకుంటే ముందు ముందు చాలా సమస్యలు వస్తాయనే ఉద్దేశ్యంతో సుష్మా, వెంకయ్య, ప్రమోద్ వంటి పేర్లు పరిశీలిస్తున్నారు. అయితే ఒక ప్రక్క ఎన్నికలు, మరొక ప్రక్క విహెచ్‌పి మతచాందస వాదం, మూడవ ప్రక్క గుజరాత్ మచ్చలు పెట్టుకుని ఇప్పుడు పార్టీ అధ్యక్షత స్వీకరిస్తే తనకు వ్యక్తిగతంగా నష్టం అని వెంకయ్య నాయుడు భావిస్తున్నారు.

ఆయన పార్టీ అధ్యక్షుడు అవుతాడా లేదా అన్న సంగతి ప్రక్కన పెట్టండి; కాని అంత పెద్ద పదవికి తన పేరు పరిశీలనకు వచ్చేటట్లు చేసు

కొరవ 7వ పేజీలో

స్థాపితం 1875

వి.ఆర్.కళాశాల (డే/షిఫ్ట్)
నెల్లూరు.

అడ్మిషన్ నోటీసు

ఈ క్రింది కోర్సులకు అడ్మిషన్లు జరుగుచున్నవి. చేరగోరువారు వెంటనే కాలేజి ఆఫీసులో సంప్రదించండి.

ఇంటర్మీడియట్		మీడియం
యం.పి.సి	-	తెలుగు & ఇంగ్లీషు
బై.పి.సి	-	తెలుగు & ఇంగ్లీషు
సి.ఇ.సి	-	తెలుగు & ఇంగ్లీషు
యం.ఇ.సి	-	తెలుగు & ఇంగ్లీషు
హెచ్.ఇ.సి	-	తెలుగు మాత్రమే

డిగ్రీ		మీడియం
బి.కాం.	-	తెలుగు & ఇంగ్లీషు
బి.ఏ.	-	తెలుగు మీడియం మాత్రమే
హెచ్.ఇ.పి		
ఏ.ఇ.యస్		
యం.ఇ.యస్		
టి.ఇ.హెచ్ (స్పెషల్ తెలుగు)		
ఇ.హెచ్.పి (స్పెషల్ ఇంగ్లీషు)		

బి.యస్.సి	
యం.పి.సి.	ఇంగ్లీషు మీడియం మాత్రమే
బి.జడ్.సి	తెలుగు & ఇంగ్లీషు
జడ్.పి.సి	తెలుగు & ఇంగ్లీషు
బి.పి.సి	తెలుగు & ఇంగ్లీషు

ఆసం వివేకానందరెడ్డి
సెక్రటరీ & కరస్పాండెంట్
వి.ఆర్.కాలేజి గ్రూప్ విద్యా సంస్థలు

Raji Ads. PH:327721

కండ్లేరుకు సత్య సాయి నిధుల సహకారం జిల్లా రైతుల పాలిట శాపంగా మార్చవద్దు!

కండలేరు కాలువ అభివృద్ధికి సత్యసాయి బాబా రెండు వందల కోట్ల రూపాయలు ఇస్తున్నారని, దీనితో నెల్లూరు జిల్లా రైతాంగానికి ఎంతో మేలు జరుగుతుందని తెలుగు దేశం నేతలు ప్రచారం చేస్తున్నారు. నెల రోజుల నుంచి ఈ వార్త లేకుండా దినపత్రికలు వెలువడ లేకపోవడంలేదు. మంత్రి చంద్రమోహన రెడ్డి నుంచి, చోటా మోటా నేతల వరకు ఒకటే వూదర గొడుతున్నారు. తాము కాబట్టి సత్య సాయిబాబా దగ్గర ఇంత డబ్బు తెగలిగామని గొప్పలు పలుకుతున్నారు.

కండలేరు కాలువకు సత్య సాయి బాబా నిధులు ఇస్తున్న మాట నిజమే. కాని వాటితో నెల్లూరు నేతలకు పంబంధం లేదు. నెల్లూరు రైతులకు మేలు జరిగే అవకాశం లేదు. ఈ నిధుల గురించి జిల్లామంత్రి, ఇతర నేతలు తెలిసి మాట్లాడు తున్నారా, తెలియక తాము బుట్టలో పడి రైతులను నట్టేట ముంచుతున్నారా అన్న విషయం అర్థం కావడం లేదు.

కండలేరు రిజర్వాయర్ నుంచి మద్రాస్ నగరానికి నీళ్లు అందించడానికి 64 కిలోమీటర్ల పొడుగునా కాలువ తవ్వింది ప్రభుత్వం. ఈ రిజర్వాయరు, దానికి అనుబంధ పారుదల కాలువలు కేవలం కృష్ణానది నీటితో ముడిపడి వున్నాయి కాబట్టి మద్రాస్ నీటి సరఫరా పేరుతో కాలువ త్రవ్వకం జరిగింది. నిజానికి ఈ కాలువలో మద్రాసుకు వెళ్లే నీళ్ల కంటే, నెల్లూరు, చిత్తూరు జిల్లాలలో దాదాపు ఐదు లక్షల ఎకరాలకు అందించవల్సిన సాగు నీరు అధికంగా పారవల్సి వుంటుంది. దాని కోసమే అంత పెద్ద కాలువ త్రవ్వారు. కండలేరు రిజర్వాయర్ - సత్యవేడు సరిహద్దుల నడుమ 7 చోట్ల దీనికి అనుబంధంగా పిల్ల కాలువలు త్రవ్వాలి. వాటి ద్వారా మన జిల్లాకు సంబంధించి గూడూరు, రాపూరు, వెంకటగిరి, సూళ్లూరుపేట,

అబద్ధపు ప్రచారాలతో మభ్యపెట్టడం ప్రజలను ద్రోహం చేయడమే

నాయుడుపేట తాలూకా గ్రామాలకు; చిత్తూరు జిల్లాలో శ్రీకాళహస్తి, సత్యవేడు, వరదాయపాళెం తదితర ప్రాంతాలకు సాగునీరు అందించాలి. అయితే మద్రాసు మంచినీటి కోసం వస్తున్న వత్తిడిని తగ్గించుకోవడానికి ప్రధాన కాలువ త్రవ్వకాన్ని పూర్తి చేసి, పిల్ల కాలువలను ప్రక్కన పెట్టారు. ఆ తర్వాత చంద్రబాబు ప్రభుత్వ దివాళాకోరు ఖజానా సంగతి తెల్సిందే కదా? ఒక్క పైసా విదల్చలేదాయన వీటి కోసం. తమ పొలాల మధ్య నుంచి మన కండ్లేటి నీళ్లు మన భూములకు దొరకకుండా మద్రాసుకు వెళ్తుంటే దిగాలుగా చూడడం తప్ప ఏమి చేయలేని పరిస్థితిలో వున్నారు రైతులు.

ఈ నేపథ్యంలో సత్యసాయిబాబా నిధుల వార్త ఎవరికైనా ఆనందం కల్గించడంలో ఆశ్చర్యం లేదు. అయితే ఆ ఆనందం ఒట్టి భ్రమ. సత్యసాయిబాబా ఇస్తున్న నిధులు నెల్లూరు రైతాంగానికి మేలు చేయడం మాని శాశ్వతంగా కీడు కల్గించ బోతున్నాయి. తమిళనాడు ఇరిగేషన్ కార్యదర్శి, మరికొందరు పలుకుబడి కల్గిన రాజకీయ పెత్తలు బాబాను వొప్పించి ఈ నిధులు మంజూరు చేయించారు. వాటి వుద్దేశ్యం - కండ్లేరు రిజర్వాయర్ నుంచి సత్యవేడు సరిహద్దు వరకు కాలువ అడుగు భాగంలో, రెండు ప్రక్కలా సిమెంట్ లైనింగ్ చేసి; నీళ్లు బుంగలు పడి కారిపోతున్న ప్రదేశంలో గ్రౌటింగ్ అనబడే టెక్నిక్ ద్వారా సీటి వూటను అరికట్టడమట. కండ్లేరు చెరువు నుంచి ఎడుదలయ్యే నీటిలో ఒక్క బొట్టు కూడా వృధా పోకుండా తమ రాజధాని నగరానికి తరలించుక పోవాలన్నది తమిళనాడు అధికారుల సంకల్పం. కండ్లేరు తూము వద్ద 500 క్యూసెక్కుల నీరు వదిలి పెడితే, ఆ ప్రవాహం పూండి చేరేటప్పటికి కేవలం 100 క్యూసెక్కులు మిగులుతున్నాయి. తతిమా నీరంతా కాలువ అడుగుభాగంలో నుంచి బుంగలు పడి కారిపోతున్నాయి. దీన్ని అరికట్టడానికి సత్యసాయి బాబా సహకారం కోరారు వారు. అంతే తప్ప ఈ నిధుల మంజూరులో కాని, వాటితో చేపట్టబోయే పనులతో కాని ఆంధ్ర

తొరవ 7వ పేజీలో

అంబాని పరామర్శకు అంతహాడావిడి ఎందుకు?


ముఖ్యమంత్రి చంద్రబాబు నిన్న(27తేది) సరికింకెప్పుడన్నట్లుగా బొంబాయి వెళ్లాడు; ఆయన ఆదుర్దాకు, ఆతృతకు కారణం - రిలయన్స్ రారాజు ధీరూభాయ్ అంబాని ప్రాణం రెప రెప లాడుతున్నదన్న వార్త రావడం. సమకాలీన భారత పారిశ్రామిక ప్రపంచంలో అంబాని ప్రాధాన్యత తిరుగులేనిది. ఆయన పరిశ్రమల ఆస్తులన్నింటిని కలిపితే 56వేల కోట్ల రూపాయలు దాటుతాయని అంచనా. టాటా, బిర్లాల కంటే అంబాని ఆస్తులు, వాణిజ్య టర్నోవర్, లాభాలు, షేర్ మార్కెట్ క్యాపిటలైజేషన్ తదితరాలన్నీ ఎన్నోరెట్లు ఎక్కువ. టాటా కుటుంబీకులు నాలుగైదు తరాలుగా సాధించలేని పారిశ్రామిక విజయాలను అంబాని ఒక్కడు, తన జీవిత కాలంలోనే సాధించాడు. అటు వంటి వ్యక్తి అనారోగ్యంలో పడితే విచారించి రావడం, వారి కుటుంబీకులను ఓదార్చడం తప్పు పట్టవలసిన విషయం కాదు.

కానీ దేశంలోని తతిమా ముఖ్య మంత్రులు, కేంద్ర ప్రభుత్వ ప్రతినిధుల కంటే ముందుగా మన చంద్ర బాబు ఆఘు మేఘాలమీద బొంబాయి విమానం ఎక్కడం కొంత ఆసక్తి కలి గిస్తున్నది. అంబాని, చంద్రబాబు బాల్యమిత్రులేమి కాదు; నాలుగైదేళ్లక్రితం వరకు వీరిద్దరి మధ్య ముఖ పరిచయం కూడా లేదు; అంబాని మహా గర్విష్టి అని పేరు. ఒకసారి గుజరాత్ ముఖ్యమంత్రి తన కుమారుడికి ఇంటర్వ్యూ ఇవ్వకుండా రెండు గంటల పాటు వేచి వుండేటట్లు చేశాడని చెప్పి, మూడు రోజులు తిరిగే సరికి ఆ రాష్ట్రంలోని బిజెపి శాసన సభ్యులందరినీ టోకున కొనుగోలు చేసి, ఖజురహో విహార కేంద్రంలో క్యాంప్ పెట్టి, ప్రభుత్వాన్ని పడగొట్టిన వాడాయన. వాజ్‌పాయి అప్పుడు బిజెపి అధ్యక్షుడిగా వుండి, ఈ పరిణామాలు చూసి అహ్మదాబాద్‌లో పత్రికా సమావేశంలో పెద్దగా రోదించిన సంగతి అందరికీ గుర్తుండే వుంటుంది.

చంద్రబాబు ఇంత ఆతృత చూపడానికి కారణం - ఇటీవల అంబాని మన రాష్ట్రంలో మొదలు పెట్టిన ఒక విద్యుత్ కర్మాగారం నిర్మాణమే ననడం నిజం. బిఎస్ఇఎస్ కంపెనీ పేరుతో అంబానీలు ఇక్కడ విద్యుత్ ప్రాజెక్ట్ చేపట్టారు; దానికి రాష్ట్ర ప్రభుత్వం పరుగులు పెట్టి మరీ అనుమతులు మంజూరు చేసింది. ఇప్పటికే నిర్మాణంలో వున్న కోనసీమ, గౌతమి, జి.వి.కె. తదితర ప్రాజెక్టులకు కేంద్రం కేటాయించిన సహజ వాయువు కోటాను రద్దు చేసి, అంబాని ప్రాజెక్టుకు తరలించాడు ముఖ్యమంత్రి. ఈ మార్పిడిలో ఎన్ని కోట్ల రూపాయలు చేతులుమారాయో ఊహకందని విషయం.


గత వారంలో అంతర్జాతీయ మేనేజ్‌మెంట్ స్కూల్ స్నాతకోత్సవానికి హాజరైన అంబాని తనయుడితో చంద్ర బాబు ముచ్చట్లు ఈ ధన మార్పిడి లావాదేవీ కోసమేనని దిన పత్రికలన్నీ పరోక్షంగా వ్రాశాయి. అబుల్ కలాం హాజరైన

తొరవ 12వ పేజీలో



పిల్లలతోపాటు వారి పెద్దలకూ సిమ్స్ అందిస్తోన్న అపురూప కానుక

సిమ్స్‌కిడ్ హెల్త్ కార్డ్!



SIMS

నిరంతరం మీ పిల్లల ఆరోగ్య సంరక్షణలో ....

డా॥ పి. శ్రీధర్

చిన్నపిల్లల వైద్య నిపుణులు

సిమ్స్
చిన్నపిల్లల వైద్య కేంద్రం

పొగతోట, నెల్లూరు - 524 001.
☎ (0861) 323167, 329567, 315185

పురిటి బిడ్డల నుండి పద్దెనిమిదేళ్ళ బాలల వరకూ పిల్లల సంపూర్ణ వైద్య కేంద్రం

సిమ్స్
చిన్నపిల్లల వైద్య కేంద్రం

సిమ్స్ పురిటిపిల్లల ప్రత్యేక చికిత్సా విభాగం
పురిటి పిల్లలకు, నెలలు నిండని పిల్లలకు చికిత్స.

సిమ్స్ చిన్నపిల్లల ప్రత్యేక విభాగం
పిల్లలకు అత్యవసర చికిత్స.

సిమ్స్ అడోలసెన్స్ విభాగం
పన్నెండేళ్ళ నుండి పద్దెనిమిదేళ్ళవారి కొరకు చికిత్స.

సిమ్స్ సూపర్ స్పెషాలిటీ క్లినిక్‌లు
పురిటి పిల్లల నుండి వయోవృద్ధుల వరకూ

సిమ్స్ డయాగ్నస్టిక్ సెంటర్
అత్యాధునిక ల్యాబ్, ఎక్స్‌రే, ఇ.సి.జి. సదుపాయం.

సిమ్స్ ఉచిత వైద్య సదుపాయం
ప్రతి ఆదివారం ఉచితంగా చూడబడును.

సిమ్స్ వైద్య బృందం

డా॥ పి. శ్రీధర్ M.D., D.C.H.,
డా॥ అల్లాబక్షి D.C.H., డా॥ ఎన్. విజయకుమార్ M.D.,
డా॥ శుభకృష్ణ D.C.H., డా॥ చంద్రశేఖర్ D.C.H.,

పత్రికల పీక నులిమే యత్నం?

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పత్రికల స్వేచ్ఛ హరించడానికి కుటిల యత్నాలు చేస్తున్నది. ఈ వారంలో వరుసగా జరిగిన మూడు సంఘటనలు ప్రభుత్వ దురుద్దేశాలను అద్దం పడుతున్నాయి. మొదటిది - ప్రైం ఆంగ్లపత్రిక విలేఖరిపై తప్పుడు ఆరోపణలతో కేసులు పెట్టడం. ప్రధాని వాజ్‌పాయి ఆరోగ్య పరిస్థితిపై ఈ విలేఖరి ఒక ప్రత్యేక వ్యాసం వ్రాశారు. వాజ్‌పాయి పలు కీలక సమావేశాలలో తనకు తెలియకుండానే నిద్రలోకి జారిపోతున్నారని, వుపన్యాసాలు చేసేటప్పుడు కూడా ఆయన కునుకు తీస్తున్నారని, ఆయనలో జ్ఞాపకశక్తి కూడా తగ్గిపోతున్నదని, ఇటువంటి బలహీన ఆరోగ్యం కల్గిన ప్రధాని చేతిలో ఆటం బాంబు కల్గిన ప్రభుత్వం వుండడం ప్రమాదకరం కాదా అని ఆ వ్యాసంలో ప్రశ్నించారు. దీనిపై బిజెపి పార్టీ, కేంద్ర ప్రభుత్వం కలసి విరుచుకపడుతున్నాయి. ఆ విలేఖరి మీద విదేశీ వ్యవహారాల శాఖ ఒక తప్పుడు కేసుపెట్టింది. అతడి వద్ద రెండు బ్రిటిష్ పాస్ పోర్టులు వున్నాయని, అది చట్టరీత్యా నేరమని ఆరోపించి, విచారణకు పిలిపించారు. కాని తీరా చూస్తే అతడి వద్ద వుండేది రెండు పాస్ పోర్టు పుస్తకాలేతప్ప, రెండు పాస్‌పోర్టులు కాదనితెలింది. ప్రైం పత్రిక ఈవిషయాన్ని చాలా తీవ్రంగా పరిగణించింది. ఒక సీనియర్ సుప్రీం కోర్టు లాయర్ను పెట్టి ప్రభుత్వ కేసును సవాల్ చేసింది. దానితో అధికారులు దొంగకు తేలుకుట్టినట్లు గమ్ముగుండిపోయి, ఆ విలేఖరిని వదలి పెట్టారు.

దీని వెంటనే తెహల్కా వెబ్ పోర్టల్ విలేఖరి ఇంటిపై సిబిఐ దాడి జరిగింది. తెహల్కా అంటే తెలుసు కదా? రక్షణ శాఖ కొనుగోళ్లలో జరుగుతున్న అవినీతిని వీడియో సాక్ష్యాలతో సహా వెల్లడించి, బిజెపి అధ్యక్షుడు బంగారు లక్ష్మణ్, సమతాపార్టీ అధ్యక్షురాలు జయాజైట్లి, రక్షణమంత్రి జార్జి ఫెర్నాండెజ్ తదితరుల బండారం లోకానికి చాటి చెప్పిన ఇంటర్‌నెట్ పత్రిక! వారు వెల్లడించిన విషయాలు నిజమో కాదో తేల్చడానికి నియమించిన జస్టిస్ వెంకటస్వామి కమిషన్ విచారణ జరుగుతున్నది ఇప్పుడు. ఆ సమయంలో ఆ పత్రిక విలేఖరి ఇంటిమీద సిబిఐ దాడి ఎందుకో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. కమిషన్ ఎదుట సాక్ష్యం చెప్పవద్దని బెదిరించడానికి కేంద్ర ప్రభుత్వం చేసిన కుటిల ప్రయత్నం ఇది. దాడికి వారు చూపిన కారణం - రాజస్థాన్ జాతీయ పార్కులో పక్షులను చంపడానికి ఈ విలేఖరి కుట్ర పన్నాడని. ఎంత హాస్యాస్పదమైన కుంటి సాకో చూడండి.

వీటన్నిటి కంటే తీవ్రమైనది - దేశంలో పత్రికలు ప్రారంభించడానికి విదేశీయులకు అనుమతి ఇవ్వాలంటూ కేంద్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకోవడం. ఈ నిర్ణయం పట్ల ఆర్థిక మంత్రి యశ్వంత్ సిన్హా వంటి వారు మంత్రి వర్గ సమావేశంలోనే అభ్యంతరం చెప్పారు; కాంగ్రెస్, కమ్యూనిస్టులతో పాటు దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు ఈ నిర్ణయాన్ని నిరసించాయి. పత్రికాసంఘాలు ఆందోళన చేస్తామని హెచ్చరికలు చేసాయి. కానీ ఈ అభ్యంతరాలు, ఆక్షేపణలు ఎంత మాత్రం లెక్క చేయకుండా వార్తా పత్రికలలో 26 శాతం, వాణిజ్య పత్రికలలో 74శాతం వరకు విదేశీయులు, బహుళ జాతి సంస్థలు యాజమాన్యం పొందవచ్చునని ప్రకటించింది సమాచార మంత్రి సుష్మాస్వరాజ్. దేశ పత్రికా రంగంలోకి విదేశీ పెట్టుబడులు అనుమతిస్తే ఏమి జరుగుతుందో అందరికీ తెల్సు. ఎప్పుడో యాభైఏళ్ల నాడే దీనిపై జాతీయ స్థాయిలో చర్చ జరిగింది. అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ఈ రకమైన అనుమతి జాతీయ ప్రయోజనాలకు తీవ్రంగా ప్రమాదం కల్గిస్తుందని భావించి, విదేశీ సంస్థలను నిషేధించారు. ఇప్పుడు ఈ అనుమతి ఇవ్వడానికి బిజెపి నేతలు చెప్తున్న కారణం - గ్లోబలైజేషన్, ఆర్థిక రంగం లిబరలైజేషన్ ప్రక్రియలో భాగంగా అన్ని రంగాలలో విదేశీ పెట్టుబడులు అనుమతించారని, పత్రికా రంగం మాత్రం అందుకు మినహాయింపు కావడం ఎందుకన్నది తమ భావన అని చెప్తున్నారు. అయితే గ్లోబలైజేషన్ ప్రక్రియలో వస్తువుల అమ్మకం కోసుగోళ్లకు తలుపులు తెరవడం నిజమే; కాని పత్రికలు, వార్తలు అమ్మకం వస్తువులు కావు.

బహుళ జాతి సంస్థలు పత్రికలు పెడితే పత్రికా రంగం సమస్తం కలుషితమై పోతుంది. దేశంలోని పత్రికా యాజమాన్యాలకు వారితో వాణిజ్యపరంగా, విజ్ఞాన పరంగా పోటీ పడే స్థోమత వుండదు. దానితో చిన్న చిన్న స్వదేశీ పత్రికలన్నీ మూతపడి పోతాయి.

జిమ్మోర్తైము

విదేశీ యాజమాన్యాలకు భారత దేశంతో ఎంత మాత్రం అనుబంధం వుండదు. వివిధ రంగాలలో తాము పెట్టిన పెట్టుబడులు పరిరక్షించుకోవడానికి, ప్రభుత్వ విధానాలను తమకు అనుకూలంగా మలచుకోవడానికి మాత్రమే వారు పత్రికలను వాడుతారు. దానివల్ల జరిగే అనర్థాలు అన్ని ఇన్ని కావు. ఒక ప్రభుత్వం ఒక బహుళజాతి సంస్థ వ్యాపారానికి నష్టం కల్గించే నిర్ణయాలు తీసుకున్నదనుకోండి; వెంటనే వారు తమ పత్రికలలో ఆ ప్రభుత్వానికి వ్యతిరేక ఉద్యమం ప్రారంభిస్తారు; దాని తప్పులు భూతద్దంలో చూపించి ప్రజలలో ఏహ్య భావం కల్గిస్తారు; వార్తలు చదివే పాఠకులకు అవి ఏ ఉద్దేశ్యంతో ప్రాపేడ్ అర్థం కానే కాదు. అప్పటికే స్వదేశీ పత్రికా యజమానులు కూడా తమ పత్రిక నిర్వహణను సంపాదకుల నుంచి తప్పించి వేశారు; కేవలం వ్యాపార నిర్ణయాలతో పత్రికలు నడుస్తున్నాయి. విదేశీ పెట్టుబడులు అనుమతిస్తే ఈ రోగం ముదిరి పోతుంది. బ్రిటిష్ సామ్రాజ్య వారుల చేతిలో నడిచిన పత్రికలు ఎటువంటి కుళ్లు బుద్ధిని ప్రదర్శించాయో స్వయంగా చూసిన నెహ్రూ ఆనాడు ఎంతో దూరదృష్టితో విదేశీ పత్రికలు పద్దన్న నిర్ణయం తీసుకున్న విషయం మర్చిపోకూడదు.

గుజరాత్ ఘోరాల విషయంలో జాతీయ పత్రికలు నిజాలతో కూడిన వార్తలు ప్రచురించడం ఆర్ఎస్ఎస్ పెద్దలకు కష్టం కల్గించింది; తాము అశించిన కోణంలో కాక జరిగిన ఘోరాలను జరిగినట్లు వ్రాయడం వారికి నచ్చలేదు. ఎమర్జెన్సీ సమయంలో పత్రికా స్వేచ్ఛకు వ్యతిరేకంగా ఇందిరమ్మను ధిక్కరించి, పోరాటం జరిపిన వాజ్‌పాయి, అద్వాని, ఫెర్నాండెజ్ వంటి వారి పెత్తనంలో పత్రికా స్వేచ్ఛ హరింపుకు ప్రయత్నం జరగడం కంటే విచారకర విషయం వేరొకటి వుండదు. వారు చేస్తున్న ఈ ఘోరమైన తప్పును సరిదిద్దడానికి దేశంలోని ప్రజాస్వామ్య వాదులందరూ ఏకం కావల్సిన అవసరం వుంది. ప్రతి పత్రికా యాజమాన్యం, ప్రతి విలేఖరి, ప్రతి పాఠకుడు ఈ దుర్మార్గ ప్రయత్నాలను నిరోధించడానికి సంఘటితం కావాలి

జిమ్మోర్తైము

27. 6. 1952

పేజీలు :8 వెల: 0-2-0

నెల్లూరు ముచ్చట్లు

విదేశీత్రాగుడు దుకాణం

అంధ్ర దేశానికి ఏకైక దుకాణంగా పేరూరు వాస్తవ్యులు మాగుంట రాఘవ రెడ్డి గారి విదేశీ త్రాగుడు పదార్థాల దుకాణాన్ని మొన్న25తేదీ నెల్లూరు రాజవీధిలో, అత్తివరపు వారి క్రొత్త భవనంలో స్థాపించారు. ఎవరన్నా మంత్రిని తోడ్కొనివచ్చి ఓపనింగ్ పెర్మపీ చేయలేదే గాని, స్నేహితులందరికీ నేషనల్ లాడ్జిలో డిన్నరుకూడా జరిగింది. లైసెన్సు వుండే వ్యక్తులు ఇక మీదట మద్రాసుకు వెళ్లకుండా మహోపకారం జరిగిందని త్రాగుబోతులంతా సంతోషపడుతున్నారు. అరవ దేశంలో ఈ మాదిరి లైసెన్సు పొందిన హోలోపేల్ దుకాణాలు అయిదారుంటే అంధ్ర దేశానికి యిదొక్కటే క్రొత్తగా ఏర్పడ్డది. అంటే అన్నిటితో పాటు ఈ విషయంలో కూడా అంధ్ర దేశం వెనుకబడి వున్నది అని మా స్నేహితుడు అసమంటాడు.

3సంవత్సరాల శిక్ష

8-1-52తేది నెల్లూరు సంతపేటలో ఎం.ఎస్.రామస్వామి పురభి మండ్రేలు రామయ్య, కంచి ఆంజనేయులు అనే అతను కత్తితో పొడిచి, ఖూనీ చేసిన సందర్భంలో సెషన్సు కోర్టులో కేసు విచారించబడి 26-6-52తేది సదరు ఆంజనేయులకు 3సంవత్సరాల శిక్ష విధించబడింది.

-విమర్శకుడు

బియ్యం ధారాళంగా దొరుకుతున్నాయి

టౌన్‌లో రేషన్ షాపులన్నీ చాకడిపోలుగామారి,మామూలుగా బియ్యం ఇస్తున్నారు. శేరు1కి0-8-0వంతున ఛార్జి చేస్తున్నారు.

50 ఏళ్ల క్రితం

బజారులో బియ్యం ఎక్కడబడితే అక్కడ ధారాళంగా దొరుకు తున్నవి. అంతే ధర మాత్రం0-9-0 గావుంటున్నది. పల్లె ధర పల్లెల్లో 300వరకు వున్నది.

నేటి పరీక్షా విధానానికి కనిగిరి విద్యార్థి బలి

నేటి పరీక్షా విధానం ఈ సంవత్సరం కనిగిరి లోని ఒక స్కూల్ ఫైనల్ విద్యార్థిని బలి తీసుకుంది. పరీక్షా ఫలితాలు 21 తేది తెలిసాయి. గాదం శెట్టి సుబ్బారావు అనే విద్యార్థి పరీక్ష తప్పి పోయాడు. ఆ రోజునుండి అతను

కొరవ 10వ పేజీలో

జనవాణి

ఇందుకా మీకు 'ఓటు' వేసింది?

నెల్లూరు మునిసిపల్ నేతలు పట్టణాభి వృద్ధిని ఎప్పుడో మర్చిపోయారు. ఒకరిపై మరొకరు పరస్పర ఆరోపణలు చేసుకుంటూ కాలం వెళ్లబుచ్చుతున్నారు. ఇంటి పన్నులు అలివి కాకుండా పెంచడం అన్యాయం. మొదట పన్నులు పెంచడాన్ని మునిసిపల్ ఛైర్మన్, కొందరు తెలుగు దేశం పార్టీ కౌన్సిలర్లు వ్యతిరేకించారు. ఇప్పుడు రాజకీయాలు ప్రవేశించడంతో వారుపూర్తిగా వారి పార్టీ వాదాన్ని సమర్థిస్తున్నారు. కమిషనర్ సోమిరెడ్డి మున్సిపల్ కార్యాలయంలో జరిగే అవినీతిని కొద్దిమేర అడ్డుకున్నమాట వాస్తవమే అయినా, పన్నులపెంపకం, వసూళ్ల వ్యవహరంలో ఆయన ధోరణి ఎందువల్లనో మారిపోయింది. నెలకొకసారి జరిగే మునిసిపల్ సమావేశాల్లో ప్రజా సమస్యల గూర్చి చర్చించడం మర్చిపోయారు. రాజకీయ కారణాలతో ఒకరినొకరు తీవ్రంగా దూషించు కుంటున్నారు మునిసిపల్ ఛైర్మన్ అనురాధ ఈ పదవికి పోటీ చేసినప్పుడు పాపం నోరులేని మనిషి అనుకునే వాళ్లం. ఇప్పుడు ఆమెకు నోరు పెద్దదయి పోయింది. పట్టణంలో వీధిదీపాలు వెలగకపోతే పట్టించుకునేవారు లేరు. రోడ్ల గుంటలు పూడ్చేవారు లేరు. నెల్లూరు పట్టణాభివృద్ధికి ఏదో విధంగా దోహదపడే డిఎఫ్‌ఐడి పథకానికి అవసరమైన ప్రాథమిక సమావేశాలు కూడా మునిసిపల్ నేతలు జరపలేక పోవడంకన్నా దౌర్భాగ్యం మరొకటిలేదు. ప్రజల చేత ఎన్నుకోబడిన నేతలు నిత్యం కలహించుకొంటూ పత్రికలు, టివీల కెక్కడం తగ్గించుకొని, అభివృద్ధివైపు దృష్టిసారిస్తే బాగుంటుంది.

నెల్లూరు వి.శ్యామసుందర్

జాతీయ రహదారిపై మొబైల్ వైద్యశాలలు

చెన్నై నుంచి కలకత్తా వరకు సాగే ఐదవ నెంబరు జాతీయ రహదారిపై జిల్లాలోని తడ నుంచి తెట్టు వరకు నిత్యం అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రమాదాల్లో గాయపడిన వారిని నెల్లూరుకు తీసుకొచ్చి ఆసుపత్రుల్లో చేర్చే లోపలే తీవ్రంగా రక్తస్రావమై ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రమాదాల్లో గాయపడిన వారు ప్రాణాలు కోల్పోకుండా వుండాలంటే తక్షణ వైద్యం అందాలి. దీని కోసం జాతీయ రహదారిపై తడ , కావలి వద్ద మొబైల్ వైద్యసేవలు అందించే అన్ని పరికరాలతో కూడిన రెండు అత్యాధునిక మొబైల్ బస్సులుఏర్పాటు చేయాలి. వీటిలోని వైద్య సిబ్బంది ప్రమాదం జరిగిన వెంటనే సంఘటనా స్థలికి వెళ్లి ప్రాధమిక వైద్య సేవలు అందించి, బాధితులను దగ్గరలోని పెద్ద ఆసుపత్రులకు తరలించాలి. ఈ మొబైల్ వ్యాన్లు ఏర్పాటులో జిల్లా మంత్రి చంద్రమోహన్ రెడ్డి, జిల్లాకలక్టర్ అనంతరాము, జిల్లాలోని ఎమ్యెల్యేలు శ్రద్ధ తీసుకుంటే బాగుంటుంది .

నెల్లూరు బి.పట్టాభిరామయ్య

గిరిజనులపై ఆగని దౌర్జన్యాలు

ప్రభుత్వం ఎన్ని సంక్షేమ పథకాలు

కొరవ 10వ పేజీలో

పదవీ విరమణ శుభాకాంక్షలు



36 సంవత్సరాల ఉపాధ్యాయ వృత్తిలో ఎందరో విద్యార్థినీ విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దిన మా సోదరులు

శ్రీ నెల్లూరు చంద్రశేఖరరెడ్డి

టీచరు, వవ్వేరు(U.P.స్కూలు), బుచ్చిమండలం

తేది 30.6.02 పదవీ విరమణ చేయు సందర్భంగా వారికి మా శుభాకాంక్షలు తెలుపుతూ, వారి శేష జీవితం సుఖశాంతులతో సాగాలని ఆశిస్తూ-

నెల్లూరు ప్రభాకరరెడ్డి
వవ్వేరు బ్యాంక్ ఉపాధ్యక్షులు

నెల్లూరు దయాకరరెడ్డి
పాలడైరీ మాజీ అధ్యక్షులు, బుచ్చిరెడ్డిపాళెం

సరస్వతి 'బరువు' పెరిగింది

కాన్వెంటు చదువులు పిల్లలకు, వారి తల్లితండ్రులకు మోయలేని భారమవుతున్నాయి. నెల్లూరు పట్టణంలో కాన్వెంట్ చదువులపై తల్లితండ్రులకున్న మోజును వీటి యజమానులు బాగా డబ్బు చేసుకొంటున్నారు. ఎలిమెంటరీలో చేర్పించాలన్నా కనీసం ఏడు వేల రూపాయలవుతుందంటే చదువుల భారం పేదలపై ఎంత బరువు మోపుతుందో అర్థమవుతూంది. కనీస విద్యార్హతలు లేవి

భారమైన చదువు

టీచర్లు, కనీస సౌకర్యాలులేని స్కూళ్లలో సైతం ఫీజుల పేరిట భారీ మొత్తాలు గుంజుతున్నారు. నెల్లూరు పట్టణంలో గుర్తింపు పొందిన ఇంగ్లీషు, తెలుగు మీడియం స్కూళ్లు వంద వుంటే, గుర్తింపు పొందనవి 400పైగా వున్నాయి. తామర తంపరగా స్కూళ్లు పుట్టకొచ్చేందుకు విద్యాశాఖ నిర్లక్ష్య వైఖరి, లంచగొండితనం కూడా కారణమనాలి. విద్యాశాఖ ఒక హైస్కూల్‌కు గుర్తింపు నివ్వాలంటే 50వేలు, ప్రాథమిక పాఠశాలకు 25వేల రూపాయలు బ్యాంకులో డిపాజిట్ చేయాలి. ఒక్కొక్క క్లాస్‌రూమ్ 21X15 అడుగుల వెడల్పు వుండేలా చూడాలి. బిఇడి విద్యార్హతలు వున్న టీచర్లు, క్లాస్‌కు 20మంది విద్యార్థులు, లైబ్రరీ, ల్యాబ్, ఆట స్థలం, హెడ్‌మాస్టర్‌కు ప్రత్యేక గది వుండాలి. కాని ఈ సౌకర్యాలన్నీ వున్న పాఠశాలలు పట్టణంలో పాతికకుమించి లేవు. పాఠశాలకు, పాఠశాలకు మధ్య కిలోమీటరు దూరం వుండాలి. కాని లంచాలు మెక్కిన అధికారులకు ఈ నిబంధనలేవీ పట్టించుకోవడం లేదు. లంచాలిచ్చి గుర్తింపు తెచ్చుకొన్న వారంతా అడ్మిషన్ల పేరిట పిల్లల తల్లితండ్రులను దోచుకొంటున్నారు. నెల్లూరులో గుర్తింపు పొందిన ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో ఎల్‌కెజిలో చేర్చను

తొరవ 11వ పేజీలో

దేవుడమ్మ మాయం

మంత్రాలు, తంత్రాలంటూ నెల్లూరు జిల్లా ప్రజలను వంచించి లక్షలు సంపాదించిన 'దేవుడమ్మ' పరారైంది. ఎన్‌టిఆర్‌నగర్‌కు చెందిన సంజీవయ్య అనే వ్యక్తి ఇంట్లో లంకె బిందెలున్నాయని చెప్పి, పూజల కోసమని, లక్షా 25వేల రూపాయలు తీసుకుని మోసం చేసిన 'దేవుడమ్మ'పై పోలీసులకు ఫిర్యాదు అందడంతో ఆమె పత్తా లేకుండా పోయింది. నెల్లూరు సంజయ్ గాంధీనగర్‌లో గత ఏడేళ్లుగా ఉంటూ ప్రజలను నిట్టనిలువునా వంచించిన

లంకె బిందెల పేరుతో లక్షన్నర కాజేసింది

'దేవుడమ్మ' అక్రమాలు గతంలో వెలుగులోకి వచ్చినా, ఆమె తన చాతుర్యంతో, 'దేవుడమ్మ' లీలలు యథేచ్ఛగా సాగాయి. లంకె బిందెల వ్యవహారంలో 'దేవుడమ్మ' చేతిలో మోసపోయిన సంజీవయ్య ఆరో టౌన్ పోలీసు స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదుతో ఆమె పాపం పండింది. ఆమె కోసం పోలీసులు ప్రస్తుతం గాలిస్తున్నారు. మూఢనమ్మకాలు మస్తుగా వున్న సంజీవయ్య, రత్నమ్మ దంపతులు ప్రశ్న చెప్పించుకోను దేవుడమ్మ వద్దకు ఇటీవల వెళ్లగా పూజలో కూర్చొని వారి ఇంట్లో లంకెబిందె లున్నాయని చెప్పింది. ఆమె శిష్యులు ప్రభుదాస్, సుబ్బారెడ్డిలతో కలసి ఎన్‌టిఆర్ నగర్‌లోని సంజీవయ్య ఇంటికి కారులో వెళ్లి, తాను లంకె బిందెల కోసం చేసే ప్రత్యేక పూజకు 75వేల రూపాయల ఫీజుగా చెల్లించమంది. మరో 50వేలు అవసరమని మొత్తం లక్షా

తొరవ 11వ పేజీలో



నెల్లూరు స్నేహసమేటలో రోడ్లను తనిఖీ చేస్తున్న మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, కలెక్టర్ అనంతరాము, ఎమ్మీ రాజేశ్వరమ్మ, మునిసిపల్ ఛైర్మన్ అనురాధ తదితరులున్నారు.

ఆకాశ హర్మ్యాలు అన్నీ లోపాలు

నెల్లూరులో అపార్ట్‌మెంట్‌ల నిర్మాణం ఒకవైపు ఊపు అందుకుంటుండగా, మరోవైపు వాటి కట్టడంలో నాణ్యతా ప్రమాణాలు మరీ దిగజారి పోతున్నాయి. నెల్లూరు పట్టణ ప్రజలు ఈ మధ్య అపార్ట్‌మెంటులపై మమకారం పెంచుకొన్నారు. వీటిపై ప్రజలకున్న మోజును చూసిన బిల్డర్లు చకచకా నాసిరకం సామగ్రి, ప్రమాణాలు పాటించకుండా కట్టేస్తూ, ముందు చెప్పిన ఏ సౌకర్యాలు కల్పించకుండా ప్రజలను చీటింగ్ చేసేస్తూ తాము మాత్రం కోట్లాది రూపాయలు ఆర్జిస్తున్నారు. గత ఐదారేళ్లుగా పట్టణంలో అపార్టుమెంట్ల నిర్మాణం, అమ్మకం జోరందుకుంది. సలక్షణంగా ఇల్లు కట్టుకోవాలంటే అనువైన స్థలం మొదలు, నిర్మాణం వరకు సవాలక్ష సమస్యలు ఎదుర్కోవాల్సి రావడంతో మధ్య తరగతి ప్రజలు, ఉద్యోగస్తులు,

అపార్ట్‌మెంట్ల దోపిడీ

వ్యాపారస్తులు అపార్టుమెంటుల కొనుగోలుపై దృష్టి సారించారు. ఇప్పటికే వేదాయపాళెం, మాగుంట లేఅవుట్, ఫత్తేఖాన్‌పేట, బాలాజీనగర్, పప్పులవీధి ప్రాంతాల్లో 25కుపైగా అపార్టుమెంటులున్నాయి. ఇవి కాకుండా మరో 15కుపైగా నిర్మాణంలో వున్నాయి. అపార్టుమెంటు నిర్మాతలు వీటిని కట్టబోయే ముందు ఒక ప్లాన్‌ను అప్రూవల్ చేయించుకుంటారు. దీన్ని అపార్ట్‌మెంటు కొనుగోలుదారులకు చూపిస్తూ వీరి-పద్ద 25శాతం అడ్వాన్సు తీసుకొంటారు. వీరు చూపే ప్లానులో విశాలమైన హాలు, బెడ్‌రూం, కిచెన్, గదులకు పేరు తలుపులు, మంచి ఉక్కుతో కిటికీలు, 24గంటల మంచినీటి సరఫరా హంగులన్నీ కనపడతాయి. అడ్వాన్సు అందాక నత్తనడకన వీటి నిర్మాణం కొనసాగించి గొడవ పడ్డాక వీటిని అప్పచెప్తారు. అపార్టుమెంట్లలో ముందుగా చెప్పిన విధంగా నాణ్యమైన సిమెంటు, స్టీల్‌తో నిర్మాణం చేపట్టడం లేదు. మార్బుల్ ఫ్లోరింగ్ బదులు మొజాయిక్ ఫ్లోరింగ్, పేకు తలుపులకు బదులు వేప చెక్క, తలుపులు, నాసిరకం ఇనుప కమ్మల కిటికీలు దర్శనమిస్తాయి. ప్లంబింగ్, ఎలక్ట్రిక్ సామాన్లు నాసిరకమే వాడుతారు. సరైన నీటి సౌకర్య వనరులు లేకపోవడం వల్ల వీటిలో రెండు గంటలకు మించి నీళ్లు రావు. కాని అడ్వాన్సులు ఇచ్చి ఉండడంతో వీటిని అపార్టుమెంటు యజమానులు తిరిగి ఇవ్వక పోవడంతో మరో మార్గం లేక వీటిని కొన్న వాళ్లు మళ్లీ స్వంత ఖర్చులతో ఫ్లోరింగ్, తలుపులు, ఎలక్ట్రిక్ పనులు చేయించుకొంటున్నారు. నెల్లూరులోని అపార్టుమెంట్ల బిల్డర్లు వాటిని కట్టే స్థలంలో భూమి లోపలి మట్టిని కూడా టెస్టింగ్‌కు పంపడం లేదు. పార్కింగ్, ఇతర నియమనిబంధనలేవీ పట్టించుకోకుండా కట్టేస్తున్నా వీటిని

తొరవ 12వ పేజీలో

జోగుతున్న వేగుల వ్యవస్థ

పోలీస్‌శాఖలో 'వేగుల' వ్యవస్థకు ప్రతిరూపమైన స్పెషల్‌బ్రాంచ్ నిద్రాణంగా ఉంది. ఈ శాఖలో అరకొర సిబ్బంది, కొరవడిన అజమాయిషీ, ఈ శాఖను నిర్వీర్యం చేసి పాత బాటలోనే నడిపిస్తున్నాయి. జిల్లా వ్యాప్తంగా జరిగిన, జరిగే అవకాశమున్న అన్ని రకాల కీలక సంఘటనల సమాచారం సేకరించి, పోలీసు ఉన్నతాధికారులకు తెలియజేసి శాంతి భద్రతలతో పాటు సేరాలను అదుపు చేయడంలో స్పెషల్ బ్రాంచ్ ముఖ్య పాత్ర పోషించాల్సి వుంది. స్పెషల్ బ్రాంచ్‌కు నేతృత్వం వహిస్తున్న అధికారి మెతకతనం వల్ల ఇక్కడ పనిచేసే సిబ్బంది ఇతరవ్యాపకాల్లో మునిగి తేలుతున్న కారణంగా ఈశాఖ పనితీరు అయోమయంగా తయారయ్యింది. ఎస్పీ బంగ్లాలోనే స్పెషల్ బ్రాంచ్ పోలీసు కార్యాలయం వుంది. ఇందులో ఒక సిఐ, ఎస్‌ఐ తో పాటు ఐదారు మంది పైగా హెడ్ కానిస్టేబుళ్లు పనిచేస్తున్నారు. వీరు గాక గూడూరు,

నెల్లూరుసంగతులు

కావలి, ఆత్మకూరు పోలీసు సబ్ డివిజన్ పరిధిలోకూడా స్పెషల్ బ్రాంచి హెడ్ కానిస్టేబుళ్లు వున్నారు. స్పెషల్ బ్రాంచ్ పోలీసులు నిత్యం ప్రజల్లో తిరుగుతూ జరిగిన, జరగబోయే పరిణామాలను గూర్చి సమాచారం తమ శాఖకు అందిస్తారు. ఈ సమాచారాన్ని స్పెషల్ బ్రాంచ్ సిఐ, ఎస్పీకి తెలియజేస్తారు. ఎస్పీ సమాచారం ప్రాముఖ్యతను బట్టి పోలీసు శాఖలో క్రింది స్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేసి పరిస్థితులు అదుపు తప్పి పోకుండా చూస్తారు. ఈ పనేగాక జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో పని చేసే ఎస్‌ఐలతో పాటు సిఐ, డిఎస్పీల పనితీరును కూడా స్పెషల్ బ్రాంచ్ పోలీసులు గమనిస్తుంటారు. నెల్లూరు టౌన్‌లో పని చేస్తున్న స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది తమ స్వంత పనుల్లో తాము మునిగి తేలుతూ ధర్నా, రాస్తారోకోలు, ప్రదర్శనలు, రాజకీయ

తొరవ 11వ పేజీలో

THE UNDISPUTED LEADER



Priya Cement

43 / 53 / Coastal King / Super Grade Cement

శభాష్! టీచర్స్!!

పక్క మనిషి చావుబతుకుల్లో కొట్టుమిట్టాడుతున్న పట్టించుకోని ఈ రోజుల్లో ప్రమాదవశాత్తు సెప్టిక్ ట్యాంక్‌లో పడ్డ ఏడుగురు చిన్నారులను తమ ప్రాణాలను సైతం పణంగాపెట్టి కాపాడిన టీచర్ల సాహస కృత్యమిది.

చిన్నారులకు ప్రాణభిక్ష పెట్టారు

బుచ్చిరెడ్డిపాళెం మండలం పెనుబల్లి ఎలిమెంటరీ పాఠశాలలో శుక్రవారం సాయంకాలం ఏడు మంది పిల్లల సెప్టిక్ ట్యాంక్ మీద వున్న స్లాబుపై ఆడుకుంటుండగా అకస్మాత్తుగా ఆ స్లాబు పిల్లలతో సహా కృంగిపోయింది. అప్పుడే అక్కడికి వచ్చిన టీచర్లు కె.ని.పాపయ్య, మలొట్టి ఆనందరావులు వెంటనే సెప్టిక్ ట్యాంక్‌లోకి దూకి వరుసగా ఏడు మంది చిన్నారులను కాపాడటంతో పెద్ద ప్రమాదం తప్పింది. టీచర్లు ఇద్దరూ ఐదు నిమిషాలు ఆలస్యం చేసినా ఏడాది వయస్సు గల విద్యార్థుల ప్రాణం పోయి ఉండేదని గ్రామస్థులు చెప్పారు. ఈ ట్యాంక్‌ను రిపేర్లు చేయమని ప్రతి జన్మభూమిలో కోరుతున్నామని, ఆఖరుకి ఇటివల జరిగిన జన్మభూమిలో సైతం ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డికి చెప్పినా పని జరగలేదని గ్రామస్తులు వాపోయారు. ఎవరో ఒకరి ప్రాణం పోయేదాకా అధికారులు పట్టించుకోరని ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్నారులను కాపాడిన ఇద్దరు టీచర్లను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఇ.భాస్కరయ్య అభినందించారు.

వీడో స్వాహా పోస్ట్ 'మాస్టర్'

పేద ప్రజలు కాయకష్టం చేసి దాచుకునే సొమ్మును దోచుకొనే పోస్టాఫీసులు, పోస్ట్‌మాస్టర్‌లు జిల్లాలో నానాటికీ పెరిగి పోతున్నాయి. పోస్టాఫీసుల్లో డిపాజిట్‌లకు పూర్తిగా భద్రతలేని పరిస్థితి దాపురించింది. పోస్టాఫీసుల్లో జరుగుతున్న కార్యకలాపాలను ఉన్నతాధికారులు పరిశీలించడం మానివేయడంతో సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే జిల్లాలో పదిపైగా పోస్టాఫీసుల్లో ప్రజలు సేవింగ్ అకౌంట్, రికరింగ్ డిపాజిట్ అకౌంట్‌లలో దాచుకొన్న సొమ్ము స్వాహా అయ్యింది. ఇదే బాటలో కలువాయి మండలం చిన్నగోపవరం పోస్ట్‌మాస్టర్ చెంచయ్య కూడా నడిచాడు. ప్రజలు రికరింగ్ డిపాజిట్‌లో దాచుకొన్న 25వేల రూపాయలను ఈయన స్వాహా చేశాడు. ప్రజలు డబ్బులు కట్టగానే అర్‌డి పుస్తకంలో ఎంట్రీ వేసి ఇచ్చేసేవాడు. ఆఫీసు పుస్తకంలో మాత్రం దీన్ని నమోదు చేయక ఈ డబ్బును స్వంతానికి వాడుకొన్నాడు. పోస్టాఫీసుకన్నా ఎక్కువ సమయం బ్రాందీ షాపులో గడిపే ఈ పోస్ట్‌మాస్టర్‌ను కలవాలంటే బ్రాందీ షాపుకు వెళ్లాల్సిందే. ఎంఓలు, రిజిస్టర్ ఉత్తరాలు వచ్చిన వారు తమకున్న అవసరాన్ని బట్టి పోస్ట్‌మాస్టర్‌కు మందు పోయించి వాటిని తెచ్చుకొనేవారట. 15రోజులుగా పోస్ట్‌మాస్టర్ సెలవు పెట్టకుండా మద్యం మత్తులో మునిగి తేలుతూ డ్యూటీకి రాక పోవడంతో గ్రామానికి వచ్చిన తపాలు మొత్తం తిరిగి వస్తుండడంతో పోస్టల్

పోస్టాఫీసులపై నమ్మకం పోయింది

తొలవ 8వ పేజీలో

'కామ' డాక్టర్ పనిపట్టండి

దంత వైద్యం చేయించుకోను వచ్చిన మహిళపై అసభ్యంగా ప్రవర్తించిన డాక్టర్ రాజశేఖరరెడ్డి చర్యలను కేంద్ర మెడికల్ బోర్డు దృష్టికి తీసుకెళ్లనున్నట్లు మాజీ మంత్రి కొణిజేటి రోశయ్య చెప్పారు. డాక్టర్ అఘాయిత్యానికి గురైన మహిళను పరామర్శించను 26తేది ఆత్మకూరు వచ్చిన ఆయన విలేఖరులతో మాట్లాడారు. ఇక్కడ జరిగిన అన్యాయాన్నిరాష్ట్ర హోం మంత్రి దేవేంద్రగౌడ్, గుంటూరు రేంజ్ డిఐజి వినయరంజన్ రే దృష్టికి స్వయంగా తీసుకెళ్లనన్నారు. కామాంధునిగా మారిన డాక్టర్ సర్టిఫికేట్‌ను రద్దు చేసే విషయాన్ని మెడికల్ బోర్డు దృష్టికి తీసుకవెళతానన్నారు. జిల్లా దంత వైద్యుల సంఘం తీరు దురదృష్టకరంగా వుంది. ఆత్మకూరు డాక్టర్ దుర్మార్గాన్ని, దాన్ని సమర్థిస్తూ నెల్లూరులో దంత వైద్యుల సంఘం నాయకులు ఇచ్చిన వివరణను హైదరాబాద్‌లోని సీనియర్ దంత వైద్య నిపుణుల దృష్టికి తీసుకెళ్లగా వారు ఇది దారుణమంటూ నిట్టూర్చారన్నారు. తాను ఒక మహిళకు జరిగిన అన్యాయాన్ని జరిగిన సంఘటనను తెలుసుకొనేందుకు ఇక్కడకు వచ్చానే తప్ప, ఏదో ఒక సంఘమో లేక వర్గానికో ప్రతినిధిగా రాలేదన్నారు. డాక్టర్‌ను అరెస్ట్ చేసే విషయంలో పోలీసులు ఎందుకు మీనమేషాలు లెక్క పెడుతున్నారో తనకు అర్థం కావడం లేదన్నారు. వాసవీ సేవాదళ్ రాష్ట్ర నాయకులు రాధాకృష్ణమూర్తి, రాష్ట్ర ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి తంగుటూరి రామకృష్ణ, జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు వాకాటి తిరుపాలు, తిరువీధి ప్రకాశరావు, కనుమర్లపూడి తిరుమలరావు, కె.వి.చలమయ్య, కొత్త బాలవీరయ్య, పేరూరి నరసింహులు, మెంటా కళ్యాణిగుప్తాతదితరులు రోశయ్యవెంట ఆత్మకూరుకు వచ్చారు.



నాయుడుపేటలో గురుకుల పాఠశాల, జూనియర్ కాలేజి ప్రారంభోత్సవ సభలో మాట్లాడుతున్న జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి జె.ఆర్.పుష్పరాజ్, వేదికపై జిల్లా కలెక్టర్ అనంతరాము, ఎమ్మెల్యే పరసా రత్నం.

గురుకులంలో అవినీతి ముసలం

ఉదయగిరి మండలంలోని గండిపాళెం గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ అవినీతి అక్రమాలకు అంతం లేకుండా పోయింది. పిల్లల చదువు సంధ్యల సంగతి పక్కన పెట్టేసి కమిషన్ల దండకాలలో మునిగి తేలుతున్నాడట. ఈ పెద్ద మనిషికి ప్రభుత్వం ఇచ్చే జీతం చాలక పిల్లల నోళ్లు కొట్టి జేబులు నింపుకొంటూ విలాసవంతమైన జీవితం గడుపుతున్నాడు. ఆశ్రమ పాఠశాలలంటే ఎందరికో ఆదర్శంగా ఉండాల్సిందిపోయి అందుకు పూర్తి భిన్నంగా ఇక్కడ వ్యవహారాలి నడుస్తోంది. పిల్లలకు ఇచ్చే పాలు దగ్గర నుండి భోజనానికి ఉపయోగించే సరుకుల కొనుగోలు వరకు ప్రతి దాంట్లో కమిషను అందనిదే ఈయనకు నిద్ర పట్టదు. ఈ పాఠశాలలో 5వ తరగతి, 8వ తరగతి సీటు వచ్చిన విద్యార్థి చేరాలన్నా, 10వ తరగతి విద్యార్థి పాసై టీసి తీసుకొని పోవాలన్నా ప్రిన్సిపాల్‌కు ప్రత్యేక ఫీజు చెల్లించాల్సిందే. ఈ తరహాలో ఈ ఏడాది 10వ తరగతి చదివిన విద్యార్థులు 72మంది ఉండగా వీరి టిసిలు ఇచ్చేటప్పుడు ఒక్కొక్కరి నుండి 150 రూపాయలు వసూలు చేసి తన బొక్కసం నింపుకొన్నాడు.

పట్టించుకొనే వారెవరు?

నుండి బిల్లులు పెట్టి పాస్ చేయించి విజయమారు స్టేట్ బ్యాంక్‌లో చాకచక్యంగా మార్పించిన ఘనుడు ఈ ప్రిన్సిపాల్. ఈ వ్యవహారం జిల్లా కలెక్టరు, జాయింట్ కలెక్టరు, సొసైటీ, రాష్ట్ర ముఖ్యమంత్రి తదితరులకు ఫిర్యాదులు అందడంతో సమగ్ర విచారణ కొరకు కావలి ఆర్డీఓను ఆదేశించారు. కాని ఆర్డీఓను ప్రిన్సిపాల్ ముడుపులతో మచ్చిక చేసుకున్నాడు.

గురుకుల పాఠశాలలో గతంలో పనిచేసిన మహిళా ఉద్యోగినులు వేధింపులు, సాధింపులు భరించలేక ట్రాన్స్‌ఫర్‌లు పెట్టుకొని వెళ్లిన సంఘటనలు కోకొల్లలుగా వున్నాయి. ఈ పాఠశాలకు ఛైర్మన్ కలెక్టరు. ఆయనకు తీరిక లేకపోవడంతో అజమాయిషీ కొరవడింది. కొన్ని ముఖ్యమైన నిర్ణయాలు కలెక్టరు తీసుకోకుండా ప్రిన్సిపాల్‌కి వదిలేస్తుండడం, లేదంటే జాయింట్ కలెక్టర్‌కు అప్పగించి నిర్ణయం తీసుకోమంటుండడంతో వాస్తవాలు పరిశీలించి నిర్ణయాలు తీసుకొనే అవకాశం లేక ప్రిన్సిపాల్ ఆటలు సాగిపోతున్నాయి. ఈ అవినీతి ప్రిన్సిపాల్ చేసే అక్రమార్జనకు అడ్డుకట్ట వేసి ఉన్నతాధికార్లు పర్యవేక్షణ పెంచాల్సిన అవసరం ఎంతైనా వుంది. లేదంటే విద్యార్థుల బంగారు భవిష్యత్తు బుగ్గిపాలవుతుంది.


యువకుని ఆత్మహత్య

పొదలకూరు మండలం మరుపూరులో మస్తానయ్య (27) సోమవారం ఆత్మహత్య చేసుకొని మృతి చెందాడు. గ్రామానికి దగ్గరలోని పొలాల్లో మస్తానయ్య ఆత్మహత్య చేసుకోగా గ్రామస్థులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. తన భార్య కాపురానికి రానందువల్లే మస్తానయ్య ఆత్మహత్య చేసుకొన్నట్లు తెలిసింది.

పునఃప్రారంభం

27.06.2002తేది పునఃప్రారంభమైనది

నెల్లూరు పట్టణానికి ఒక అపూర్వ కానుక!



దామూస్

గార్డెన్ రెస్టారెంట్ వెజ్ & నాన్‌వెజ్

నార్తు ఇండియన్, సౌత్ ఇండియన్, చైనీస్ మరియు తండూరి ఐటమ్స్

నెల్లూరు జి.టి.రోడ్డు, టెక్కెమిట్ట వద్ద మీరు విస్మయం చెందే రీతిలో రూపు దిద్దుకున్న ఏకైక గార్డెన్ రెస్టారెంట్!

విశాలమైన కారు పార్కింగ్!!

కుటుంబ సభ్యులతో విచ్చేసి ఆహ్లాదకరమైన వాతావరణంలో విందులారగించండి!!

జిల్లావార్తలు

వెల్కమ్ టు నెల్లూరు

సోకు గదికా? తమరికా??

కొప్పు ఉన్నమ్మ ఏ సోకైనా చేస్తుంది - అసలు కొప్పే లేనమ్మ ఏం చెయ్యలేదని మనం అనుకుంటే పొరపాటే - కాపలా లేని ఇంట్లో దొంగలు పడి అంతా దోచుకు పోయినట్లు, నెల్లూరు మున్సిపల్ ఖజానా ఖాళీ అయినా మన పాలకులు మాత్రం డాంబికాలను తగ్గించడం లేదు.

మున్సిపల్ చైర్ పర్సన్ అనురాధ తన ఆఫీసు గదిని సుందర నందనం చెయ్యాలని మూడున్నర లక్షల రూపాయలకు టెండర్ పెట్టింది. ఇందులో సెల్ ఫోన్‌ల కొనుగోళ్లు కూడా ఉన్నాయి. మూడంకణాల ఆఫీసు గదిలో మూడున్నర లక్షలు పెట్టి ఏం అలంకరణలు చేస్తారో అను రాధకే తెలియాలి.

రెండేళ్ల క్రితమే ఆమె తన గదికి రెండు లక్షల రూపాయలు పెట్టి సోకులు చేసింది. మళ్లీ ఇప్పుడు మూడున్నర లక్షలు కావాలని టెండర్ పిలిపిస్తోంది. కరెంటు బిల్లులు కట్టలేని దౌర్భాగ్య స్థితి లో వున్న మున్సిపాలిటీ పుణ్యమా అని, వీధి లైట్లు వెలగక వీధులు అంధకారంలో ఉన్నాయి. చెడి పోయిన మంచి నీటి బోర్లను రిపేర్లు చేసే పరిస్థితి లేదు. సిబ్బందికి జీతాలు లేవు, కాలువల్లో చల్లేందుకు బ్లీచింగ్ లేదు, దోమల నివారణ మందులు లేవు. ఇవన్నీ పట్టించు కోకుండా తన కార్యాలయం సోకులకు, అలంకారాలకు రెండున్నరేళ్లలో ఐదు లక్షల రూపాయలు దుర్వినియోగపరచాలను కోవడం ఏ ప్రజా సేవకుల లక్షణమో ఏలుతున్న వారికే తెలియాలి?

తన ఛాంబర్ మరమత్తుల పేరుతో ఛైర్ పర్సన్ పెట్టిన లక్షల ప్రతిపాదన గది సోకులకా, తన సోకులకా అన్న అనుమానం ఎవరికైనా రాక మానదు.

ఆంధ్రా బ్యాంకులో విచిత్ర చోరీ

నెల్లూరు నర్తకి సెంటరులోని ఆంధ్రాబ్యాంకులో ఈ రోజు 28తేది విచిత్ర రీతిలో లక్షా 65వేల రూపాయలు చోరీ అయ్యాయి. నెల్లూరుకు చెందిన రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ ఆర్.లక్ష్మీ మనోహర్ ఉదయం 10గంటల ప్రాంతంలో ఇంటి నుంచి కారులో బయలు దేరి బారకాసులోని స్టేట్ బ్యాంకుకు వెళ్లి లక్షా ఐదువేల రూపాయలు డ్రా చ్శారు. ఈ మొత్తాన్ని సూట్‌కేసులో పెట్టుకొని నర్తకి సెంటర్ ఆంధ్రాబ్యాంకు చీఫ్ మేనేజర్ ఎ.మోహన రావు గదికి వెళ్లి అక్కడ తనకున్న అకౌంట్ నుంచి మరో అరవై వేలు డ్రా చేయను చెక్ వ్రాసి మేనేజరుకు ఇచ్చారు. ఆయన బ్యాంకు ఉద్యోగిని పిలిచి ఆ డబ్బు డ్రా చేయించి ఇచ్చారు. ఈ మొత్తాన్నికూడా సూట్‌కేసులో పెట్టుకొని మేనేజర్‌తో మాటల్లోపడి, లేచి వెళ్లేటప్పుడు కాళ్ల దగ్గర చూసుకోగా డబ్బులు పెట్టిన సూట్‌కేసు లేదు. విచిత్ర రీతిలో మాయమైన ఈ డబ్బు కోసం పోలీసులు అప్పటికప్పుడు దర్యాప్తు మొదలెట్టారు. బ్యాంకుకు వెళ్లి డబ్బులు డ్రా చేసుకొని వచ్చేవరకు ఎవరైనా అప్రమత్తంగా వుండాలని ఈ విచిత్ర చోరీ దాటి చెబుతూంది. తస్మాత్ జాగ్రత్త!

డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షునిగా నరహరి

సిపిఎం పార్టీ అనుబంధ యువజన విభాగం భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షునిగా, ఈ విభాగం నెల్లూరు జిల్లా కార్యదర్శిగా పని చేస్తున్న శిఖరం నరహరి ఎన్నికయ్యారు. ఈ వారంలో దామరమడుగు గ్రామంలో జరిగిన డివైఎఫ్ఐ రాష్ట్ర వైజ్ఞానిక శిక్షణా తరగతుల్లో ఈ ఎన్నిక జరిగింది. సారా, మద్యపాన, విద్యుత్ ఛార్జీల పెంపకం, ఇళ్లపన్నుల పెంపక వ్యతిరేక ఉద్యమాల్లో నరహరి ఉత్సాహంగా పని చేశారు. సిపిఎం పార్టీలో వుంటూ అవినీతి అక్రమాలకు పాల్పడే వారి వైఖరిని కూడా పార్టీ అంతర్గత సమావేశాల్లో నిలదీసేవాడని పేరుంది. రాష్ట్ర స్థాయి పదవిని పొందిన నరహరి యువతను జాగృత పర్చే మరిన్నికార్యక్రమాలు చేపట్టి మంచి పేరు తెచ్చు కోవాలని ఆకాంక్షిస్తున్నాం.

అద్భుత నృత్య రూపకం

యుగాలు మారినా తలరాత మారని స్త్రీ జీవితం లోని భిన్న కోణాలపై చర్చ, వాటికి పరిష్కారాలు చూపిస్తూ, ప్రముఖ స్త్రీవాద రచయిత్రి ఓల్గా వ్రాసిన "యుద్ధం - శాంతి" నృత్య రూపక ప్రదర్శనను జూలై21తేది టౌన్ హల్‌లో సింహపురి సంస్కృతి సమాఖ్య ఏర్పాటు చేస్తూంది. ఇప్పటికే న్యూయార్క్, లండన్, సింగపూర్‌ల వంటి విదేశాలతో పాటు హైదరాబాద్, విజయవాడ, రాజమండ్రి, కాకినాడ, ఖమ్మం, అనంతపురం పట్టణాల్లో ఈ నృత్య రూపకాన్ని ప్రదర్శించారు. దీనిలో నర్తకీమణులు ఇందుమతి, డాక్టర్ జ్వాలా శ్రీకళ, జ్యోతి రెడ్డి, సుధా బెనర్జి, ప్రత్యూష, రమణి, నివేదిత నాయర్, నిర్మల, శ్రీనివాస్ వివిధ పాత్రల్లో కన్పిస్తారు. కన్నబాబు సంగీతం సమకూర్చిన ఈ రూపకానికి సేతురామ్ నృత్య దర్శకత్వం వహించారు. అద్భుత నృత్య రూపకాన్ని నెల్లూరీయులు మిస్ కాకుండా చూడమంటున్నాడు కార్యక్రమ నిర్వాహకుడు, మెజీషియన్ రాంజీ.

అష్టోత్తర శత కలశ స్నపన శాంతి హోమం

నెల్లూరు అరవిందనగర్ ఎక్స్ టెన్షన్ శ్రీలక్ష్మీనగర్‌లో గల శ్రీలక్ష్మీ



నెల్లూరులో బ్రహ్మకుమారి ఈశ్వరీయ విద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న హైకోర్టు జడ్జి జస్టిస్ ఈశ్వరయ్య ప్రక్కన కూర్చున్న వారిలో జడ్జి చంద్రకుమార్, బ్రహ్మకుమారి ప్రభ, ఒకరు అదనపు సెషన్స్ జడ్జి కృష్ణమోహన్‌రెడ్డి

దేవస్థానంలో శతకలశ స్నపన శాంతి హోమం 28తేది ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పుణ్యాహవాచనం, అష్టోత్తర కలశ స్నపన, శాంతి హోమం, పూలంగి సేవ, కుంకుమ పూజ, మహా నివేదన, మంగళ హారతి, ప్రసాద వినియోగ కార్యక్రమాలు జరిగాయి.

వెలమ విద్యార్థులకు స్కాలర్ షిప్పులు

2001-2002 సంవత్సరానికిగాను జిల్లాలోని వెలమ కుల విద్యార్థినీ, విద్యార్థుల నుంచి స్కాలర్ షిప్పుల కోసం దరఖాస్తులు కోరుతున్నారు. ఏడవ, పదవతరగతి, ఇంటరు, డిగ్రీ క్లాసులలో మంచిమార్కులతో పాసైన వారు, ఆర్థికంగా వెనుకబడినవారు జూలై 4తేదిలోగా దరఖాస్తు, మార్కుల లిస్టులను పెళ్లకూరు రామయ్య నాయుడు, కార్యదర్శి వెలమ సంఘం, ప్లాట్ నంబరు 36, 1వ మెయిన్‌రోడ్, రెవెన్యూ కాలనీ, ఎకె నగర్ పోస్టు, నెల్లూరు - 4 చిరునామాకు పంపాలని కోరుతున్నారు.

న్యూ నేతాజీ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

నెల్లూరు వెంకట్రామాపురంలోని న్యూ నేతాజీ స్కూల్ మరియు జడ్ఎస్ఆర్ కోచింగ్ సెంటరు నుంచి జవహర్ నవోదయ పాఠశాలలో ఆరవ తరగతి ప్రవేశం కొరకు పరీక్షకు హాజరైన వారిలో 20మంది ఎంపికయ్యారు. నవోదయలో అర్హన్ కోటా క్రింద వున్న 20సీట్లలో ఏడు సీట్లు ఈ స్కూల్ విద్యార్థులే పొందారు. 1994సంవత్సరం నుంచి తమ దగ్గర శిక్షణ తీసుకున్న వారిలో ప్రతి ఏడాది 20మందికి తగ్గకుండా సీట్లు వచ్చాయని స్కూల్ డైరక్టర్ జడ్.శ్రీనివాసులు రెడ్డి చెప్పారు.

వెంకటేశ్వర పురంలో ఉచిత వైద్య శిబిరం

నెల్లూరు పొగతోటలోని రవి చిన్న పిల్లల ఆసుపత్రి, వసంతలక్ష్మీ ధారిబుల్ ట్రస్ట్ అండ్ రీసెర్చ్ సెంటర్ ఆధ్వర్యంలో వెంకటేశ్వరపురం మునిసిపల్ హైస్కూల్‌లో 30తేది చిన్న పిల్లల మెగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నారు. శిబిరం ఏర్పాటుకు రెండు నెలల ముందే వసంతలక్ష్మీ ధారిబుల్ ట్రస్ట్ నేతృత్వంలో చిన్న పిల్లల ఆరోగ్యం - అవగాహన - చికిత్స పథకంలో భాగంగా ఈ ప్రాంతంలో ఇంటింటికి వెళ్లి ఆరోగ్య వివరాల సేకరణ చేశారు. ఆదివారం జరిగే వైద్య శిబిరంలో వారి వ్యాధులను బట్టి, దీర్ఘకాల వ్యాధులకు ఉచిత చికిత్సను రవి చిన్న పిల్లల ఆస్పత్రి చేస్తుంది. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 89 క్యాంపులు పెట్టిన వసంతలక్ష్మి ట్రస్ట్ టౌన్‌లోని 60 మురికివాడల్లో ఇదే తరహాలో ఇంటింటి సర్వే, శిబిరాల నిర్వహణ, దీర్ఘకాలిక చికిత్స చేయాలన్నది వీరి లక్ష్యమంటున్నారు. దీనిలో భాగంగానే మురికివాడల్లో ఉచిత వైద్య కేంద్రాలు, మానసిక వైకల్యానికి గురైన వారిని గుర్తించి నెల్లూరులో ఒక ప్రత్యేక కేంద్రం ఏర్పాటు చేయాలన్న ఆలోచనలు డాక్టర్ రవి మదిలో వున్నాయి. ఎమర్జెన్సీ కేసులకు ఉచితంగా ఐసియు ఆన్ వీల్స్ కూడా సిద్ధమంటున్నారు. వెంకటేశ్వరపురంలో జరిగే వైద్య శిబిరంలో డాక్టర్లు రవి, నారాయణ స్వామి, ఉమామహేశ్వరరావు పాల్గొం

తరువ 7 పేజీలో

పదవీ విరమణ శుభాకాంక్షలు



మంచికి మారుపేరు, ఉద్యోగ నిర్వహణలో తనకు తానే సాటిగా ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దిన మా అల్లుడు

నెల్లూరు చంద్రశేఖరరెడ్డి గారు

టీచరు, వవేరు(.U.P స్కూలు), బుచ్చిమండలం

తేది 30.6.02 పదవీ విరమణ చేయు సందర్భంగా వారికివే మా శుభాకాంక్షలు. వారి శేష జీవితం సుఖశాంతులతో గడపాలని ఆశిస్తూ-

ఇప్పగుంట కృష్ణారెడ్డి, ఇప్పగుంట సుగుణమ్మ

బుచ్చిరెడ్డిపాళెం

సింహపురి ప్రజలకు గొప్ప శుభవార్త

విజయ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ

INDIAN OIL

INDANE

25/2381-1, DSR గవర్నమెంట్ హాస్పిటల్ ఎదురుగా

దర్గామిట్ట, నెల్లూరు. ఫోన్: 348172, 348173

- గవర్నమెంట్ రేటుకే తక్షణం గ్యాస్ కనెక్షన్ సదుపాయం
- డోర్‌డెలివరీ
- గుర్తుగల గ్యాస్ స్టౌ కొన్నవారికి బసంత్ గ్యాస్ ట్యూబు ఉచితం
- బుక్ చేసిన వెంటనే సిలిండర్ ఇవ్వబడును.

23.6.2002 ఆదివారం నాడు మా షోరూం ప్రారంభోత్సవానికి విచ్చేసిన ముఖ్య అతిథి జస్టిస్ వి.ఈశ్వరయ్య ఎ.పి. హైకోర్టు, శ్రీ బి.వసంతకుమార్ చీఫ్ LPG మేనేజర్, శ్రీ టి.వి.కృష్ణ ఏరియా మేనేజర్, శ్రీ కె.ప్రకాశరావు అసిస్టెంటు మేనేజర్, డా॥సి.ఆర్.రెడ్డి, సెక్రటరీ & కరస్పాండెంట్ DRW College గార్లకు మరియు మిత్రులకు, శ్రేయోభిలాషులకు మా హృదయపూర్వక కృతజ్ఞతలు.

- నడవాటి సుబ్రహ్మణ్యం, జడపల్లి సురేంద్ర, నడవాటి నళిని

స్వదేశాగమన శుభాకాంక్షలు



ఈ నెల 14 నుండి 19వరకు శాన్‌ఫ్రాన్సిస్కోలో జరిగిన అమెరికన్ డయాబిటిస్ అసోసియేషన్ సదస్సులో పాల్గొని నెల్లూరు జిల్లా వాణిని ప్రపంచానికి చాటి దిగ్విజయంగా తిరిగి వచ్చిన

డా॥ ఎస్.సత్యనారాయణ మూర్తి గారికి

స్వాగత సుమాంజలి

సిబ్బంది

డయాబిటిస్ క్లినిక్

16/22, పొగతోట, నెల్లూరు. ఫోన్స్: 326892 (క్లినిక్), 328579(ఇల్లు)

దొర్లన్యాలు

మొదటి పేజీ తొరవ

అంతకు క్రితం మే నెలలో తెలుగుగంగ ప్రాజెక్ట్ పనులకు కొందర్లు పిలిస్తే ఈ త్రిమూర్తులు ఇదే ప్రకారం కాంట్రాక్టర్లను బెదరించి మొత్తం పనులు తమ స్వంతం చేసుకున్నారట. వీరు ముగ్గురు కల్సి అన్ని ఇంజనీరింగ్ ఆఫీసులకు వెళ్లి, ఇటు అసమ్మతి నేతలు, అటు సమ్మతి మంత్రి వర్గం తమతోనే వుందని, ఏ అధికారి కూడా తమకు చెప్పకుండా కొండర్లు పిలవడం కాని, పాత పనులకు బిల్లులు చెల్లించడం కాని చేయరాదని, కాంట్రాక్టర్లు తమ వద్దకు వచ్చి, తమను సంతృప్తి పర్చిన తర్వాతే బిల్లులు తీసుకోవాలని; ఈ ఏర్పాటులో ఏ మాత్రం పొరపాటు జరిగినా క్షమించమని హెచ్చరికలు చేస్తున్నారట. వీరి దెబ్బకు ఇంజనీర్లు హడలి పోతున్నారు. ఈ బెదరింపుల కోసం వీరు టౌన్లో పెద్ద రౌడీ ముఠాను పోషిస్తున్నారని తెలుస్తున్నది.

ఈ దౌర్జన్య పద్ధతులలో వీరు చాలా పనులే స్వాధీనం చేసుకున్నారు ఒక్కొక్క కాంట్రాక్ట్ తీసుకోవడం, కొద్దిగా పని చేసి పెద్ద మొత్తంలో బిల్లు డ్రా చేయడం, ఆ తర్వాత ఆ పని వదిలి వేయడం వీరికి ఒక సరదాగా మారింది.

74లక్షల అంచనాతో చేపట్టిన విరువూరు - చేజర్ల రోడ్డు పని వీరి స్వాధీనంలో వుంది; కేవలం 4లక్షల రూపాయల పని మాత్రం చేశారు; 10లక్షలకు బిల్లు వచ్చింది; అంతే దాన్ని వదిలేశారు. ఆత్మకూరు అనుమ సముద్రం పేట రోడ్డుపని కొంత వరకు చేశారు; దాదాపు సగం అంచనా విలువకు బిల్లు తీసుకున్నారు; పని వదిలేశారు. అగ్రిమెంట్ గడువు కూడా ముగిసిపోతున్నదని అధికారులు గగ్గోలు పెడుతున్నా పట్టించుకోవడం లేదట. నేలటూరు బ్రిడ్జి నిర్మాణం ఒక ఏడాదిలో పూర్తి కావాలి; కాని పని మొదలై రెండేళ్లు గడిచినా నిర్మాణం సగం కూడా జరగలేదు. దీని విలువ 70లక్షలు.

ఇందుకూరుపేట మండలం కొమరిక - ముదివర్తిపాళెం రోడ్డు నిర్మాణం పరిస్థితి కూడా అంతే. సగం బిల్లు విడుదలయ్యింది; పని మాత్రం పాతిక వంతు కూడా జరగలేదు. నాణ్యత విషయం దేముడెరుగు? నక్కల కాలువపై వంతెన కట్టుబడి మూడేళ్ల నుంచి నిలబడి పోయి వుంది. ఈ పనిలో నాణ్యత సక్రమంగా లేదని క్వాలిటీ కంట్రోల్ చీఫ్ ఇంజనీరు కేసు నమోదు చేసి, కాంట్రాక్టర్ నుంచి పెద్ద మొత్తంలో రికవరీకి సిఫార్సు చేశాడట. కాని ఆ తర్వాత ఏమైందో తెలియదు కాని, రికవరీ మొత్తాన్ని నామమాత్రంగా 20వేల రూపాయలుగా నిర్ణయించి కేసు మూసిపారేశారు. వంతెన నిర్మాణం మాత్రం మూలపడి పోయింది.

ఈ పనులన్నిటినీ వీరు ఏదో ఒక ఫర్టిక్లాప్ కాంట్రాక్టర్ పేరుతో తీసుకుంటున్నారు; ఎక్కడా వీరి ప్రమేయం రికార్డులలో కన్పించదు; పని తీసుకోగానే ఇంజనీర్లను బెదరించి అడ్వాన్స్ బిల్లు తీసుకుని వెళ్లి పోతారు. ప్రతి అధికారికి ఈ దుర్మార్గం తెలుసు; కాని వారిని నివారించే సాహసం ఎవరికీ లేదు; గట్టిగా మాట్లాడితే మంత్రి, ఎమ్మెల్యేలు తమను శత్రువులుగా చూస్తారని రాచి రంపాన పెడతారని వారి భయం.

నెల్లూరులో కొందరు దౌర్జన్యాలు సహించరానివి. రాయలసీమ వలె నెల్లూరును తయారు చేయడానికి వీరు చేస్తున్న ఈ ప్రయత్నాన్ని మొదటనే తుంచి వేయకుంటే భవిష్యత్తులో చాలా ప్రమాదాలు జరుగుతాయి. కర్నూలు జిల్లాలో రక్తం త్రాగే నరహంతకుల వంటి ఫ్యాక్షన్ నేతలు కొందర్ల జోలికి వెళ్లకుండా నిరోధించడానికి అక్కడి ఎస్పీ సాహసోపేత చర్యలు తీసుకుంటున్నట్లు పత్రికలలో చదువుతున్నాము. నెల్లూరు ఎస్పీ గారు కూడా ఈ దౌర్జన్యాల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవడం అవసరం.

వెంకయ్య నాయుడు

మొదటి పేజీ తొరవ

కోవడమే ఆయన రాజకీయ జీవిత విజయం. ఒక నెల్లూరీయుడు ఢిల్లీ రాజకీయాలలో అంత కీలక స్థానం సంపాదించడం మనందరికీ గర్వకారణమే కదా? ఈ స్థాయికి ఎదగడం - పూర్తిగా వెంకయ్య నాయుడు స్వయంకృషి కావడం మరీ అబ్బురం. ఒక వ్యక్తి రాజకీయంగా ఎక్కగల్గిన సోపానాలన్నీ నిశ్శబ్దంగా అధిరోహిస్తున్నారు ఆయన. ఆ ఆరోహణ పర్వం మరింత ముందుకు సాగాలని మా ఆకాంక్ష.

కండ్లేరు

2వ పేజీ తొరవ

ప్రభుత్వానికి లేదా నేతలకు ఎటువంటి సంబంధం లేదు.

ఇప్పటి పరిస్థితిలో ఈ కాలువ లైనింగ్ నెల్లూరు జిల్లా రైతాంగానికి చావుదెబ్బ క్రింద లెక్క. కాలువ నుంచి ప్రక్కలకు జారి నీటితో కొన్ని వేల ఎకరాల భూములకు నీటి తడి దొరుకుతున్నది. నిమ్మ తోటల రైతులకైతే ఈ వూట అమృతోపమానంగా వుంది. సోమశిల, కండలేరు మధ్య కూడ చాలా గ్రామాలు వూట నీటితో లాభపడుతున్నాయి. కాలువ పొడుగునా బావులలో నీటి మట్టం ఎప్పుడూ నిలబడుతున్నది. ఎండా కాలంలో కూడా జలకళ వున్నది ఆ బావులలో.

ఇప్పుడు కాలువకు సిమెంట్ లైనింగ్, గ్రౌటింగ్ చేస్తే ఈ నీటి వూట నిల్చిపోతుంది. తెలుగు గంగ పథకంలో భాగంగా తలపెట్టిన 7పాగు నీటి కాలువల నిర్మాణం జరిగితే లైనింగ్ వేయడానికి అభ్యంతరం చెప్పనవసరం లేదు. కాని వాటిని పట్టించుకోకుండా సిమెంట్ లైనింగ్ చేస్తే - ఈ తాలూకాల నిటిలో పెరిగిన భూగర్భ నీటి మట్టాలు మళ్లీ అడుగంటుతాయి; బావులు ఎండిపోతాయి. అంటే ఒక రకంగా సత్యసాయి బాబా సహకారం నెల్లూరు జిల్లా రైతుల పాలిట చావు మేళంగా పరిణమిస్తున్నదన్న మాట. ఈ నిజాన్ని దాచిపెట్టి ఈ నిధుల వల్ల జిల్లాకు ఏదో మేలు జరిగి పోతున్నదని అసత్య ప్రచారం చేస్తున్నారు తెలుగు నేతలు.

వారికి నిజంగా జిల్లా హిత ప్రేమ వుంటే - సత్యసాయి బాబాను కల్సి ఆయన నిధుల వల్ల ఇరుగలోయే పరిణామాలు వివరించి చెప్పి రైతులను కాపాడడానికి మరొక పంద కోట్లు మంజూరు చేయించి తెచ్చి, పథకం ప్రకారం 7పాగునీటి కాలువలు త్రవ్వించాలి. సత్యసాయి బాబాకు డబ్బు సమస్యలేదు. ఆయనలో తలంపు కల్గితే పంద కోట్లు ఒక్క క్షణంలో పుట్టుకువచ్చి పడ్తాయి. మనం చేయవల్సిందల్లా ఆయన మనసులో ఆ సంకల్పం కల్గించేట్లు వాస్తవాలు వివరించడం మాత్రమే. అది మాని, అబద్ధపు ప్రచారాలతో రైతులను మభ్యపెట్టడం, ప్రజలను ద్రోహం చేయడం అవుతుంది.

నెల్లూరు ముచ్చట్లు

6వ పేజీ తొరవ

టారు. ఒక సుస్పష్టమైన, ఉదాత్త, సేవాతత్పరతతో కూడుకున్న ధీరోదాత్త ప్రణాళికతో ముందుకు వెళ్తున్న డాక్టర్ రవికి సగం బలం ఆయన శ్రీమతి వసంత లక్ష్మి. క్యారీ ఆన్ కపుల్.

National NIPPO

BATTERIES TORCHES

Get more out of Life



TÜV CERT EN ISO 9001 Certificate : 04100874

Technology from National Panasonic Japan.

వాస్తు శాస్త్రం సైన్సు సూత్రం!

* ఆ మధ్య మీరు చెప్పిన వాస్తు సైన్సు విషయాల్ని పాత జమీన్ రైతు తిరగేస్తుంటే కనిపించింది. క్రీ.శ. 2, 3 శతాబ్దాలకే వాస్తు అంతగా ఎకనించిందా?

జి.లలితాకుమారి కావలి

సంస్కృతంలో క్రీ.శ 1,2 శతాబ్దాలలో అద్భుతమైన వాస్తు శాస్త్రాలు వెలికాయి. వాస్తు శాస్త్ర సూత్రాలన్నింటికీ సైన్సు భాష్యాలున్నాయి. అయితే కొంత గందరగోళం వున్నప్పటికీ యదార్థ వైజ్ఞానికాంశాలు ప్రతి సూత్రంలోనూ కలసి వున్నాయి. ఇదొక అవధులు లేని సముద్రం.

* అన్ని క్వాలిఫికేషన్లున్నాయి. వివాహ సంబంధం దొరకడం లేదు. ఏదైనా సలహా ఇవ్వగలరా?

కె.కృష్ణకుమార్ గూడూరు

మీ పుట్టిన తేది ప్రకారం శని శత్రువర్గంలో వున్నాడు. మహాలక్ష్మీయుత ఆకర్షక యంత్రాన్ని మీ పూజా గృహంలో ఏర్పాటుచేయండి.

వాస్తు సందేహాలు-సమాధానాలు

ఆచార్య సుబ్రహ్మణ్య మహర్షి
ఫోన్: 338159

వాస్తు సందేహాలకు పాయసం సుబ్రహ్మణ్య మహర్షి పత్రికాముఖంగా సమాధానాలిస్తారు. ప్రశ్నలు పంపవలసిన చిరునామా -

ఆచార్య సుబ్రహ్మణ్యమహర్షి,
c/o జమీన్‌రైతు,
పాగాతోట సెంటర్, నెల్లూరు - 1

* శాస్త్రం ఒకరు చెప్పినట్లు మరొకరెందుకు చెప్పరు?

మహబూబ్‌ఆలీఖాన్ ఒంగోలు

శాస్త్రం గొప్పదే! చెప్పేవాళ్లు అల్పత్వం వల్ల, అవగాహనా లోపం వల్ల ఇట్లా జరుగుతుంది.

* మాది పశ్చిమ వీధి, మూడవ అంతస్తులో గదిలో తూర్పు, పశ్చిమ ద్వారాలు పెట్టాము. మా వారికి పక్షవాతం వచ్చింది.

బి.వెంకటశేషాంబ తిరుపతి

పైగదిలో క్రింద ఇళ్లలా నడక వుండదు. అవకాశం వుండి పైగది ఉత్తర ద్వారాన్ని తెరవలేదు. అంచేత పశ్చిమ ద్వారం మూడవ ద్వారమయ్యింది. అందువల్ల పశ్చిమ దోషం ఇంటి యజమానిపై ప్రభావాన్ని చూపించింది.

* మీరు జమీన్‌రైతులో రాశారు. మాటలతో పనికాదని, శ్రీవారి ప్రదక్షిణను వరాహస్వామి తలయంచైపు మళ్లించాలనీనూ..?

పి.సుప్రసన్నాచార్యులు తిరుపతి

నేపథ్యది కరెక్టే! యాత్రికులు వరాహస్వామిని దర్శించాలన్నది కట్టడి. ఈ కట్టడికి యింతకంటె మార్గం లేదు. పైగా ఇది ఈశాన్య ప్రదక్షిణ మార్గం అవుతున్నది. శుభస్కరం కూడా!

* ఇంటి చూరుకు ఎదురుగా `బోరింగ్ వేశాము. అంటే దొడ్డి వాకిలికి ఎదురుగా బోరింగ్ కనిపిస్తుంటుంది. దోషమా?

రాళ్లబండినూర్యనారాయణ మద్రాసు

ఇంటి గడపకు ఎదురుగా గానీ, చూరుకు తగులుతూగానీ, ఓపెన్ వెల్ ఉండకూడదు. బోరింగ్ `ఓపెన్'కాదు గనుక ఏ దోషమూ లేదు. అయితే నడకకు అసౌకర్యాన్ని కల్గించకూడదు.

* విశ్వకర్మ వృత్తి మాది. అంగడిలో నిప్పు ఎక్కడ వుండాలి?

ని.వెంకటేశ్వరాచారి నెల్లూరు

మీది తూర్పు అంగడి గనుక గదిని మూడు భాగాలుగా చాకోపస్‌తో విభజించండి. ఈశాన్య భాగాన్ని (1/8వంతు) ఖాళీగా వుంచి ఆగ్నేయ భాగంలో నిప్పు కుంపటిని వాడండి. మీ గల్లా పెట్టె తూర్పు చూస్తూ నైరుతిలో వుండేలా చూడండి.

* మా ప్లాను, మా బాధలు పంపుతూ రాస్తున్నాను.

పల్లంరెడ్డి శ్రీనివాసులురెడ్డి చెర్లోపల్లి

మీ పాత భవంతి మూడు భాగాలు కావడం వల్ల వాస్తు దోషాలు ఏర్పడ్డాయి. ఈశాన్యంలోని వెలగ చెట్టు తీసివేయండి. నాకు మీ ఇల్లు చూపించేలోగా మత్స్య యంత్రాన్ని ప్రతిష్ఠించండి.

* దక్షిణం కిటికీలు గదుల్లో తెరిచాక చాలా వరకు ఆరోగ్యాలు కుదుటపడ్డాయి. కృతజ్ఞతలు.

పట్నం విశ్వనాథరెడ్డి మద్రాసు

దక్షిణపు గాలి రోగహరం. చెప్పిన మాట పాటించినందుకు సంతోషం.


పోస్టుమాస్టర్

5వ పేజీ కొరవ

అధికారులు మేల్కొని చేజర్ల పోస్ట్ మాస్టర్‌ను విచారణకు పంపారు. ఆయన వచ్చి విచారణ చేయగా స్వాహా మొత్తాలు బయటపడ్డాయి. ఈ మొత్తం తిరిగి కట్టమని ఆయన పోస్ట్‌మాస్టర్‌ను కోరుతూ ఇక్కడ జరిగిన భాగోతమంతా పొదలకూరులోని పోస్టల్ ఇన్స్‌పెక్టర్‌కు నివేదిక పంపినట్లు తెలిసింది. జిల్లాలో మిగతాచోట్ల కూడా ప్రజల సొమ్మును పోస్ట్‌మాస్టర్లు ఆరగించక మునుపే పోస్టాఫీసుల్లో జరుగుతున్న బాగోతాలను ఉన్నతాధికారులు సమీక్షించడం బాగుంటుంది.

సంస్కృతి విఘాతకునిగా మారిన ముఖ్యమంత్రి

సంపూర్ణ మద్య నిషేధ నినాదంతో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం ప్రభుత్వం నేడు వీధికొక మద్యం షాపులు తెరిచిందని మాజీమంత్రి, కాంగ్రెస్ అధికార ప్రతినిధి కొణిజేటి రోశయ్య విమర్శించారు. 26తేది నెల్లూరులో విలేఖరులతో మాట్లాడుతూ టూరిజం అభివృద్ధి పేరుతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిస్కోలను ప్రోత్సహిస్తున్నారు. భారతీయ నాగరికతకు చిహ్నమైన స్త్రీలతో అసభ్యకర నృత్యాలు చేయించి, ఇది టూరిజం అభివృద్ధి కోసమని చెప్పడం ఆత్మహత్యా సదృశ్యమన్నారు. రాష్ట్రంలో మంచినీరు దొరకని ప్రాంతాలు చాలా వున్నాయి కాని మద్యం దొరకని గ్రామాలు మాత్రం లేవన్నారు. చంద్రబాబు ప్రభుత్వం భవిష్యత్తులో మద్యాన్ని పైపులైన్ల ద్వారా సరఫరా చేసినా ఆశ్చర్య పోనవసరం లేదని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలకు ఇవ్వాల్సిన నిధులు ఇవ్వకుండా ఆదాయ వనరులు పెంచుకోమనడంతో మునిసిపాలిటీలు ఇష్టారాజ్యంగా పన్నులు పెంచి ప్రజలను బాధిస్తున్నాయన్నారు. తన 51ఏళ్ల రాజకీయ జీవితంలో ఇంతగా ఇళ్ల పన్నులు పెరగడాన్ని తానెప్పుడూ చూడలేదన్నారు. నెల్లూరులో పెంచిన ఇంటి పన్నులకు వ్యతిరేకంగాపోరాటం చేస్తున్న నాయకులను రోశయ్య అభినందించారు.



డాక్టర్ త్యాగరాజన్ చేతుల మీదుగా నాయుడమ్మ అవార్డునందుకుంటున్న అణుశక్తి సంఘం ఛైర్మన్ డాక్టర్ అనిల్ కకోడ్కర్ ఫోటోలో నాయుడమ్మ, సెంటర్ కన్వీనర్ డాక్టర్ జగదీష్, కవర్‌పేట ఆర్.ఎమ్.కె. ఇంజనీరింగ్ కాలేజి ఛైర్మన్ మునిరత్నం, డైరక్టర్ జ్యోతినాయుడు వున్నారు.

వెంగమాంబ ఉత్సవాలకు భారీ ఏర్పాట్లు

దుత్తలూరు మండలం నర్రవాడలోని వెంగమాంబ పేరంటాలు, దేవస్థానం బ్రహ్మోత్సవాలు ఈ నెల 30తేది నుండి వచ్చే నెల 4వతేది వరకు నిర్వహించేందుకు ఆలయ ధర్మకర్తల మండలి ఏర్పాట్లు ముమ్మరం చేసిందని వ్యవస్థాపక ధర్మకర్త వేమూరు ముసలయ్య తెలిపారు. ఆంధ్ర, తమిళనాడు, కర్నాటక, మహారాష్ట్రల నుంచి వచ్చే లక్షలాది మంది భక్తుల అవసరాలకు సరిపోయేట్లుగా త్రాగునీరు వసతి, ఇతర సదుపాయాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. 30వతేది నిలుపు, సంతానంలేనివారు వరపడుట, 1,2తేదులల్లో గ్రామ ఉత్సవం, 3తేది పసుపు కుంకుమ ఉత్సవం, ఇదే రోజు రాత్రి అమ్మవారి ఊరేగింపు, సాంస్కృతిక కార్యక్రమాలు, 4తేది బండ్లు పొంగళ్లు, ఎద్దుల పందెపు బండలాగుట కార్యక్రమాలకు సన్నాహాలు ముమ్మరంగా చేస్తున్నట్లు చెప్పారు.

వెంకయ్య రాకకు ఉదయగిరి ముస్తాబు

కేంద్ర మంత్రి వర్గంలో మార్పులు చేర్పులు జరగకుంటే వచ్చే నెల 3వతేది గురువారం కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎం.వెంకయ్య నాయుడు ఉదయగిరి నియోజకవర్గంలో పర్యటిస్తారు. ఉదయగిరిలో నిర్మితమయ్యే పైలట్ ప్రాజెక్టుకు శంఖుస్థాపన చేసి తదుపరి గండిపాళెంలో 70 గ్రామాలకు ఫ్లోరిన్ రహిత త్రాగునీరు అందించే నీటి పథకానికి ప్రారంభోత్సవం చేస్తారు. అనంతరం వరికుంటపాడు మండలంలోని విరువూరు వద్ద సడక్ యోజన క్రింద మంజూరైన రోడ్డుకు శంఖుస్థాపన గావిస్తారు. వరికుంటపాడు మండలంలో నిర్మాణం పూర్తయిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభోత్సవం చేస్తారు. అనంతరం నర్రవాడ వెంగమాంబ ఉత్సవాల్లో పాలు పంచుకొని అక్కడ నెల్లూరు వెంగమాంబ భక్తులు, మాజీ మంత్రి మాదాల జానకిరాం ఆధ్వర్యంలో నిర్మాణం పూర్తి చేసుకొన్న సంతానలక్ష్మి అతిథి గృహం, వెంగమాంబ కళ్యాణ మండపాలను ప్రారంభిస్తారు. వెంకయ్య నాయుడు వెంట ఇప్పటి వరకు అందిన వివరాల ప్రకారం రాష్ట్రమంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, దామంచర్ల ఆంజనేయులు, మండవ వెంకటేశ్వరరావు, కోడెల శివప్రసాద్, తుమ్మల నాగేశ్వరరావు, మరో డజను మంది శాసన సభ్యులు హాజరవుతారు. ఈ ఏర్పాట్లు మాజీ మంత్రి మాదాలజానకిరాం, ఎమ్మెల్యే విజయ రామిరెడ్డిలు పర్యవేక్షిస్తున్నారు.

షాదీమంజిల్ నిర్మాణానికి నిధులు

గత అయిదేళ్ల నుంచి అసంపూర్తిగా వున్న పొదలకూరులోని షాదీ మంజిల్ నిర్మాణం పూర్తి చేసేందుకు నిధులు మంజూరయ్యాయని జిల్లా మైనారిటి నాయకుడు ఎస్.కె.జమీర్, మండల మైనార్టీ అధ్యక్షుడు మొహద్దీన్‌లు తెలిపారు. షాదీమంజిల్ నిర్మాణం కొరకు గతంలో ఏడున్నర లక్షల రూపాయల నిధులు కేటాయించినా అధికారులు కేవలం ఐదు లక్షల రూపాయలు మాత్రమే విడుదల చేయడం వల్ల నిర్మాణం స్లాబ్ లెవల్‌కొచ్చి ఆగిపోయింది. సంవత్సర క్రితం నెల్లూరు ఎమ్మెల్యే రాజేశ్వరమ్మ తన గ్రాంట్ నుంచి రెండున్నర లక్షల రూపాయలు మంజూరు చేసినా ఆర్‌అండ్‌బి అధికారుల అవగాహన లోపం వల్ల కెండర్స్ పిలిచి పనులు ప్రారంభించలేక పోయారు. ఇక్కడి ముస్లింలు నెల్లూరియుడైన రాజ్యసభ సభ్యుడు పర్వతరెడ్డి ప్రభాకరరెడ్డిని కలసి నిధులు అభ్యర్థించగా, షాదీ మంజిల్ పూర్తి చేసేందుకు ఐదు లక్షల రూపాయలు తన కోటా నుంచి మంజూరు చేశారని చెప్పారు.

ఆదర్శ నియోజకవర్గంగా సర్వేపల్లి

సర్వేపల్లిని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గంగా చేస్తానని మంత్రి చంద్రమోహన్‌రెడ్డి చెప్పారు. తోటపల్లిగూడూరు మండలం కొత్తపాళెం, వెంకన్నపాళెం గ్రామాలలో 22తేది మంత్రి పలు శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జరిపారు. కొత్తపాళెం గ్రామంలో 1.55లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ హెల్తు సెంటర్, 1.6లక్షలతో ప్రాథమిక పాఠశాలకు; 12.5లక్షలతో పిఎంజిఎస్‌వై క్రింద పొగడదొరువుకండ్రిగ వరకు రోడ్డు నిర్మాణానికి శంఖుస్థాపన జరిపారు. వెంకన్నపాళెం దళితవాడలో ఒబిబి, ఎస్‌ఎఫ్‌సి నిధులతో విద్యా కమిటీ ఛైర్మన్ నాగరాణి, భర్త సీతారామయ్యలు కట్టిన స్కూలు భవనాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రితోపాటు ఎం.పి.పి. సురేంద్ర, సర్పంచులు రమణయ్య, జయరామయ్య, మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్ రవికుమార్‌రెడ్డి, సోమిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, తాతా నాగేశ్వరరావు, అన్నం దయాకర్‌గౌడ్, పిఆర్‌ఇ వెంకటరామిరెడ్డి, నీటిపారుదల సంఘం ఛైర్మన్ గోపాల్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

బుచ్చిలో ఆర్యవైశ్యుల రాస్తారోకో

ఆత్మకూరులో మహిళపట్ల అసభ్యంగా ప్రవర్తించిన దంత వైద్యుడు డాక్టర్ రాజశేఖర్‌రెడ్డిని అరెస్ట్ చేయనందుకు నిరసనగా బుధవారం బుచ్చిలో ఆర్యవైశ్య నాయకులు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టపగలు ఒక మహిళపై అత్యాచారానికి పాల్పడ్డ ఆ డాక్టరును ఇంకా అరెస్ట్ చేయక పోవడం సిగ్గు చేటన్నారు. పంటి డాక్టర్ ఎక్కడ వుండేది పోలీసులకు తెలుసునని, కాని వెతుకుతున్నామంటూ నాటకాలు ఆడుతున్నారని చెప్పారు. ఈ కేసులో పంటి డాక్టర్ల సంఘం నాయకులు సైతం కామాంధపు డాక్టరును సమర్థించడం ఎంత వరకు న్యాయమని వారు ప్రశ్నించారు. ఆ డాక్టరు పట్టాను రద్దు చేయాలని మెడికల్ బోర్డుకు వినతి పత్రాలు పంపుతామన్నారు. బుధవారం ఉదయం దాదాపు గంటసేపు జరిగిన ఈ రాస్తారోకోలో జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు మొగళ్లూరు వెంకట శేషయ్య నాయకత్వం వహించగా వెయ్యి మంది వైశ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తిరివీధి రాధాకృష్ణయ్య, తన్నీరు నరసింహారావు, వనమా రాజేంద్ర బాబు, తిరివీధి ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

లేపుకు పోతా!

ఐశ్వర్యకు సల్మాన్ వార్నింగ్

మాజీ విశ్వసుందరి హీరోయిన్ ఐశ్వర్యారాయ్‌ని బలవంతంగా అయినా పరే రాక్షస వివాహం చేసుకుంటానని సల్మాన్‌ఖాన్ శపథం చేశాడు. తన ప్రేమను కాదని ఆమె ఎక్కడకు పోతుందో చూస్తా నని బెదిరిస్తున్నాడు. ఐశ్వర్యరాయ్‌ను, సల్మాన్‌ఖాన్ ప్రేమిస్తున్నానని వెంటబడడం, అతను చేస్తున్న వెర్రి మొర్రి చేష్టలకు ఆమె అతనికి దూరంగా జరగడం పాఠకులకు విదితమే. ఐశ్వర్యరాయ్ నిరాదరణను తట్టుకోలేక గురుగావ్ ఫిల్మ్ సిటీలో ఆమె కారును ధ్వంసం చేసి, ముంబాయి అసిస్టెంట్ పోలీసు కమిషనర్ వార్నింగ్ ఇచ్చాక కూడా సల్మాన్‌ఖాన్ ధోరణి మార్చుకోలేదు. ఇప్పుడు 'ఐష్' తనను కాదని ఎలా పెళ్లి చేసుకొంటుందో చూస్తానని సల్మాన్‌ఖాన్ శపథం చేశాడు. ధర్మేంద్ర, హేమమాలినిని పెళ్లాడిన రీతిలో ఐశ్వర్యను తీసుకెళ్లి రాక్షస వివాహమైనా చేసుకొంటానంటున్నాడట. ఐశ్వర్య హృదయంలో తన పట్ల ఎంతో ప్రేమ దాగుందని ఏదోవిధంగా పెళ్లి చేసుకొంటే చాలు ఆమె తనను వీడదంటున్నాడు.



'క్యూ'లో హైకాలి, జెమిని

ఆఫ్ఘన్‌లో మ`నిషా'

హైదరాబాద్ సినిమా వార్తలు

తాలిబన్‌ల అరాచక పాలనలో వినోదం, ఏకాసం లేకుండా ఆంక్షల ఉక్కుచట్రంలో గడిపిన ఆఫ్ఘన్ ప్రజలు తాలిబాన్ పరిపాలన అంతం కావడంతో భారతీయ సినిమాలను ఎగబడి చూస్తున్నారు. నాలుగేళ్ల క్రితం మణిరత్నం దర్శకత్వంలో రూపొందిన `దిలొసే' చిత్రంలో మనీషా కొయిరాల అందాలకు ఆఫ్ఘన్ ప్రజలు వెర్రెత్తి పోతున్నారట. దీంతోదిలొసే వీడియో టేపులు, సిడీలకు ఆఫ్ఘన్‌లో విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. వాస్తవంగా `దిలొసే' చిత్రం ముంబాయిలో విడుదలైనప్పుడు మనీషా నటనకు అప్పట్లో ఆఫ్ఘన్ల నుంచి పెచ్చరికల ఫోన్లు వచ్చాయి. ఇప్పుడేమో ఆమెకు ఆఫ్ఘన్లు నీరాజనాలు పలుకుతున్నారు. ఇదలా వుంచితే ప్రపంచాన్ని కుదిపిన సెప్టెంబర్ 11 సంఘటనలు ఆధారంగా తయారవుతున్న ఇంగ్లీషు చిత్రంలో మనీషా వితంతు పాత్ర పోషిస్తోంది. ఆ చిత్రం విడుదలయ్యాక మనీషాను ద్వేషిస్తారో, అభిమానిస్తారో ఆఫ్ఘన్లకే ఎరుక?

చిరంజీవి చిత్రానికి పట్నాయక్ సంగీతం

నువ్వు - నేను, నువ్వు లేక నేను లేను, సంతోషం, జయం చిత్రాలకు సంగీతం సమకూర్చిన ఆర్.పి.పట్నాయక్ ప్రస్తుతం తెలుగులో క్రేజ్‌వున్న సంగీత దర్శకుడు. చిరంజీవి నటిస్తున్న ఇంద్రలో అదనంగా చోటు చేసుకొన్న పాటకు పట్నాయక్ సంగీతం అందించారు.

కొరవ 11 పేజీలో

శ్రీమతియాత్ర - ప్రేయసి జాతర

కుక్కతోక వంకర అన్న సామెత బాలీవుడ్ హీరో అక్షయ్‌కుమార్‌కు అచ్చు గుద్దినట్లు సరిపోతుంది. బ్రహ్మచారిగా ఉన్న రోజుల్లో రోజుకొక్క హీరోయిన్‌తో చక్కర్లు కొట్టిన ఈ హీరో ట్వింకిల్ ఖన్నాను పెళ్లి చేసుకొన్నాక కూడా తన ధోరణి మార్చుకోలేదు. బెంగాలీ బాంబ్‌షెల్‌గా పేరు తెచ్చుకొన్న బాలీవుడ్ సౌందర్యం బిపాషాతో అక్షయ్‌కుమార్ చెట్టాపట్టాలేసుక తిరుగుతున్నాడు. అబ్‌నబి, అంఖే చిత్రాలలో బిపాషా కో నటించిన అక్షయ్ ఏ క్షణంలో ఆమె మనసును కొల్లగొట్టాడో గానీ ముంబాయి శివార్లలోని అపార్‌మెంట్‌కి బిపాషాని తీసుకెళ్లేంత వరకు ఈ వ్యవహారం సాగి, ట్వింకిల్ చెవికి సోకింది. వెంటనే అక్షయ్‌ను ట్వింకిల్ ఓ విడత గోవా, మరో విడత పారిస్ టూర్లకు తీసుకెళ్లింది. మళ్లీ దక్షిణాఫ్రికా టూర్‌కు ప్లాన్ చేస్తున్నట్లు ఆప్తుల దగ్గర వాపోయిందట. ఈ విధంగా అయినా బిపాషాను మర్చిపోతాడని భావిస్తోంది. కాని టూర్ల వరకు భార్య ట్వింకిల్‌తో వెళ్లి, షికార్లు మాత్రం బిపాషాతోనే అక్షయ్‌కుమార్ చేస్తున్నాడు.

పెళ్లి చేసుకొన్నా నటిస్తాను

త్రిపురనేని చిట్టిబాబు దర్శకత్వంలో రూపొందుతున్న గెలుపు చిత్రంలో లాయర్ పాత్రను సౌందర్య పోషిస్తోంది. ఈ చిత్రం షూటింగ్‌లో పాల్గొనను చాలా రోజుల తర్వాత హైదరాబాద్ వచ్చిన ఆమె షూటింగ్ గ్యాప్‌లో పిచ్చాపాటీగా మాట్లాడింది. పరుగెత్తెకొల్లి

'అక్షయ్' లీలలు

సినిమాలు చేయాలనుకోవడం లేదు. అందుకే మంచి పాత్రలు వస్తే నటించాలని నిర్ణయించుకొన్నాను. మంచి పాత్రలు రాకపోవడం వల్ల ఈ మధ్య నేను కొత్త సినిమాలు అంగీకరించడం లేదు. దీన్నే మీరు గ్యాప్ అంటున్నారు. గతమంతా మంచి పేరు తెచ్చుకొన్న నేను సాదా సీదా పాత్రల్లో ఎందుకు నటించాలి. తెలుగు సినిమాల్లో కొనసాగుతున్న లవ్ ట్రెండ్ ఇంకా ఎన్నాళ్లో కొనసాగదు. దీనికి సంతోషం, లాహిరి... లాహిరి... లాహిరిలో చిత్ర విజయాలు తార్కాణం. నటనకు గుడ్‌బై చెప్పే ప్రసక్తి లేదు. ఈ పాత్రకు సౌందర్యే కరెక్టు అని భావించిన చిత్రాలైతే పెళ్లయ్యాక కూడా నటిస్తాను. అంతేగాని నటిగా రిటైర్ అవ్వనని స్పష్టం చేసింది.

నాగార్జున కోసం టాబు తెచ్చిన బహుమతి

నిన్నే పెళ్లాడుతా, ఆవిడా మా ఆవిడే చిత్రాల్లో నాగార్జున సరసన నటించిన టాబు, నాగార్జున తన మనసుకు వచ్చిన హీరో అని ప్రకటించి సంచలనం సృష్టించిన విషయం పాఠకులకు విదితమే. ఈ మధ్య పారిస్‌కు వెళ్లిన టాబు అక్కడ షాపింగ్ చేస్తూ నాగార్జున కోసం ప్రత్యేకంగా ఒక గిఫ్ట్‌కొని తెచ్చి, అతనికిచ్చింది. ఈ గిఫ్ట్ ఏమిటో ఇటు నాగార్జునగాని, అటు టాబుగాని చెప్పడం లేదు. నాగార్జున, అమల తనకు మంచి స్నేహితులని వాళ్ల కోసం తెచ్చిన బహుమతిని గూర్చి చెప్పాల్సిన అవసరం లేదంటే, నాగార్జున మాత్రం టాబు తన ఫ్యామిలీ ఫ్రెండ్ అంటున్నారు. ఎవరు ఎప్పుడు ఫ్రెండ్‌గా వుంటారో ఆ తర్వాత ప్రేయసిగా అట్నుంచి `ఆవిడ'గా మారుతారో తెలియని విచిత్ర సీమ `చిత్ర' సీమ.

కస్తూరి కళ్యాణం

పలు తెలుగు, మళయాళ, హిందీ భాషా చిత్రాల్లో నటించిన కస్తూరి, అన్నమయ్య చిత్రంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకొంది. ఆ మధ్య టీవి ప్రోగ్రాములకు సైతం వ్యాఖ్యాతగా వ్యవహరించిన కస్తూరి, తాజాగా బిబిసి మాస్టర్ మైండ్ క్విజ్‌షోలో పాల్గొని ఫైనల్స్‌కు చేరుకున్న విషయం అందరికీ తెలిసిందే. మంచి

కొరవ 11వ పేజీలో

జయం'కు జయీభవ

"చిత్రం" సినిమా ద్వారా ఒక వినూత్న ధోరణిని అలవరచుకొని కొత్త నటీనటులతో కొత్త సాంకేతిక వర్గంతో ఒక కొత్త ఒరవడిని సృష్టించి విజయం సాధించాడు దర్శకుడు తేజ. ఆ విజయ విహారంతో తనకు విజయం చేకూర్చిన "చిత్రం" సినిమాకు గుర్తింపుగా ఆ పేరున "చిత్రం మూవీస్" సంస్థను స్థాపించి "జయం" సినిమాను నిర్మించాడు. ఇందులోనూ హీరో హీరోయిన్లనే గాక ఇంకా చాలా మంది కొత్త నటీనటులను, సాంకేతిక నిపుణుల్ని పరిచయం చేశాడు. ఈ సినిమాకు కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వం, నిర్మాత అయనే.

జయాపజయాలతో ముడిపడ్డ ప్రేమను కథాంశంగా చెనవేయబడింది జయం. ప్రేమికులు కలుసుకునే జాడలు, కలుసుకునేందుకు ప్రయత్నాలు, పట్టుదల, ఎవరికి ఎవరో తెలియకుండా ఎవరికి వారే దూరంగా బ్రతకనలసి వస్తుందేమోనన్న భయం, చివరన ప్రేమ విజయం కోసం కలసిన మనసులు వేరుగా, నీర్సుగా పొగించిన పోరాటం ఇవన్నీ యువతను బాగా ఆకర్షిస్తాయి. ఆకట్టుకుంటాయి.

కొంత మంది ప్రేమికులు సమస్యలు ఎదురైనప్పుడు తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకుంటూ వుంటారు. ఇది పిరికి వారి లక్షణం, అలాకాకుండా ఈ చిత్రంలోని హీరోయిన్ తన ప్రేమకు

చిత్రసమీక్ష

గ్రిద్దలూరు గోపాలరావు

ఎదురైన గడ్డు సమస్యలను గుండె ధైర్యంతో ఎదుర్కొంటుంది. తన ప్రేమను జయించేందుకు అబల, సబలగా మారుతుంది. జయం పొందుతుంది. ఆమె ధైర్య సాహసాలు స్త్రీలకు స్ఫూర్తి నిస్తాయి. భావిప్రేమికులకు ఒరవడిగా నిలుస్తాయి. ఈ అంశాలు ఆడవారిని ఆలోచింప జేస్తాయి. వారి ఆదరణను పొందుతాయి. ప్రేమను జయించాలన్న గమ్యంతో ప్రయాణించే ప్రేమికులందరికీ ఈ సినిమా ఒక సందేశంగా దారి చూపుతుంది. తేజ వ్రాసిన మాటలు ఆ దారిలో మైలు రాళ్ళుగా నిలుస్తాయి.

కథ యొక్క తీరు, కథనం జోరు, సన్నివేశాలను తీర్చటంలోని భావాల మార్పు దర్శకుని ప్రతిభకు ప్రతీకలై చక్కని అనుభూతిని కలిగిస్తాయి. కథ జానకి (సదా), వెంకట్ (నితిన్), రఘు (గోపిచంద్)ల మధ్య నలుగుతుంది. జానకి, రఘుల తండ్రులు ప్రాణ స్నేహితులు జానకి, రఘులకు పెళ్ళి చెయ్యాలనుకుంటారు. రఘు రౌడీగా మారటంతో జానకి అతన్ని తిరస్కరిస్తుంది. ఆమె కాలేజీ వాతావరణంలో వెంకట్‌ను ప్రేమిస్తుంది. అది తెలిసిన రఘు, జానకిని చంపే ప్రయత్నం చేస్తాడు. ప్రేమను ఆయుధంగా మార్చి రఘును ఎదిరించమని జానకి వెంకట్‌ను ప్రోత్సహిస్తుంది. వెంకట్, రఘు దుర్మార్గాన్ని ప్రతిఘటించి జయం పొందుతాడు.

అచ్చం తెలుగు పిల్లలా కాలేజీకి వెళ్లిన జానకిని విద్యార్థులు అల్లరి చెయ్యటం, వెంకట్ ఆమెను ఆదుకోవటం,

కొరవ 11వ పేజీలో



వారఫలాలు

29.6.2002తేది నుంచి 5.7.2002తేది వరకు వృషభంలో శని, రాహు, బుధులు; 4తేది నుండి మిథునంలో బుధుడు, రవి, కుజుడు 4తేది వరకు మిథునంలో, పిదప కర్కాటకంలో; 5తేది వరకు గురువు మిథునంలో పిదప కర్కాటకంలో; వృశ్చికంలో కేతువు; కర్కాటకంలో శుక్రుడు; కుంభ, మీన, మేషాలలో చంద్రుడు.



మేషం

(అశ్విని, భరణి, కృత్తిక 1పాదం)

ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. ఆదాయం పెరుగుతుంది. అనుకున్న పనులలో చిన్న చిన్న ఆటంకాలున్నా సర్దుకొని సానుకూలం కాగలవు. వ్యవసాయ, వాణిజ్య రంగాల అభివృద్ధికి అవకాశాలు వస్తాయి. ఉద్యోగులకు విధి నిర్వహణలో శ్రమ, అధికారుల వల్ల వత్తిడి పెరుగుతుంది. కళా, రాజకీయ, సాంస్కృతిక రంగాల వారికి ప్రోత్సాహం, సత్కారాలు, ఆహ్వానాలుంటాయి. ప్రయాణాలు, శుభకార్యాలలో పాల్గొనడం తప్పదు. కుటుంబ వ్యవహారాలు కొద్ది మనస్సుకు కష్టం కలిగిస్తాయి. విద్యాప్రగతి బాగుంటుంది.



వృషభం

(కృత్తిక2,3,4పాదాలు, రోహిణి, మృగశిర 1,2పాదాలు)

ఆర్థిక పరిస్థితి బాగుంటుంది. ఆదాయం పెరుగుతుంది. చాలా పనులు చేయాలనుకుంటారుగాని ఆచరణలో పెట్టలేరు. వ్యాపార, వ్యవసాయదారులకు ఋణసౌకర్యం లభిస్తుంది. ఉద్యోగావకాశాలు కూడా బాగుంటాయి. ఉద్యోగులు మంచి పని, సామర్థ్యాన్ని ప్రదర్శిస్తారు. పలుకుబడి, రాజకీయ వైభవం బాగుంటుంది. శుభకార్య ప్రయత్నాలు అనుకూలిస్తాయి. పెట్టుబడి రంగాల నుండి అవకాశాలు రావడం, బంధుమిత్రుల సహాయం ఉంటుంది.



మిథునం

(మృగశిర 3,4పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1,2,3 పాదాలు)

వాణిజ్య, వ్యవసాయ రంగాల వారికి ఆదాయం బాగుంటుంది. అయితే అనుకోని ఖర్చులు కూడా తప్పవు. అవసరాలకు చేబదులు తీసుకోనవలసి రావచ్చును. శుభకార్య నిర్ణయాలు జరగడం, శుభకార్యాలలో పాల్గొనడం, ప్రయాణాలు తప్పవు. ఉద్యోగులకు పనిభారం వున్నా అధికార వర్గ సహకారం,విద్యాప్రగతి బాగుంటుంది. కుటుంబ సౌఖ్యం, బంధుమిత్రులను కలుసుకొనడం జరుగుతుంది. పెట్టుబడులపైన, స్థిరాస్తు లపైన ఆదాయం ఉంటుంది. అనుకున్న పనులు సాధించుకుంటారు.



కర్కాటకం

(పునర్వసు 4పాదం, పుష్య, ఆశ్లేషలు)

ఆర్థికస్థితి బాగుంటుంది. ఖర్చుల బాధనుండి కొద్ది విమోచన దొరుకుతుంది. బంధుమిత్రులతో ఇల్లు సందడిగా ఉంటుంది. బాకీలు రావలసినవి మాత్రం నిలబడిపోతాయి. కుటుంబ సభ్యులకు కొద్ది అనారోగ్య బాధలుంటాయి. ఉద్యోగ నిర్వహణలో సమర్థత, అధికారుల ఆదరణ, సహకారం బాగుంటుంది. రాజకీయ వాదులకు మాత్రం ప్రత్యర్థుల బాధ తప్పదు. పెట్టుబడి రంగాలలో కొంత స్తబ్దత ఉంటుంది. స్వల్ప ప్రయాణాలు, పాల్గొనడం జరుగుతుంది.



సింహం

(మఖ, పుబ్బ, ఉత్తర 1వపాదం)

ఆర్థికంగా పరిస్థితి మెరుగుపడడం ప్రారంభంకాగలదు. చేయాలనుకున్న పనులు కూడా ముందుకు సాగుతాయి. వ్యవసాయ, పెట్టుబడి రంగాలలో ఆశించినంత ఆదాయం రాదు. కొద్దిగా ఋణాల వత్తిడి ఉంటుంది. వారం మధ్యలో ఆరోగ్యం దెబ్బతింటుంది. పిల్లలు విద్యారంగంలో కుదుటపడతారు. బంధుముఖ్యుల వల్ల సహాయం పొందుతారు. కుటుంబ సభ్యులందొకరికి ఆరోగ్య లోపం, ఉద్యోగ నిర్వహణలో వత్తిడి, అవమానాలుంటాయి. రాజకీయ ప్రాబల్యం బాగుంటుంది.



కన్య

(ఉత్తర2,3,4పాదాలు, హస్త,చిత్త 1,2పాదాలు)

వృత్తి, వ్యాపార, వ్యవసాయ రంగాలలో ఆదాయం బాగుంటుంది. ఆదాయం పెంచుకొనే అవకాశాలు కూడా బాగా లభిస్తాయి. పెట్టుబడి, స్థిరాస్తుల నుండి ఆదాయం లభిస్తుంది. అనుకున్న పనులు సాధిస్తారు. శుభకార్యాలు నిర్ణయం కాగలవు. న్యాయస్థానపరమైన తీర్పులందు అనుకూలత, ఉద్యోగార్థులకు అవకాశాలు లభిస్తాయి. రాజకీయ ప్రాబల్యం పెంచుకొనడం, జరిగిపోయిన సంఘటనలపై సన్నిహితులతో తగాదాలు రావచ్చును. విద్యాప్రగతి బాగుంటుంది.

పంచాంగం

5తేది యమునానది పుష్కరాల ప్రారంభం.
6తేది నుండి గురుమౌఢ్యమి ప్రారంభం.

ముహూర్తాలు

తేది 30 ఆదివారం ఉ 10.40గంటలకు సింహలగ్నాన వ్యాపార, వివాహ, అక్షరాభ్యాసాలకు సుముహూర్తాలున్నాయి.

జూన్ తిథులు

జ్యేష్ట బహుళ

తేది 29	శని	పంచమిరా	4.35గం.వ
తేది 30	ఆది	షష్టి	పూర్తిగ

జూలై తిథులు

తేది 1	సోమ	షష్టి	ఉ6.20గం.వ
తేది 2	మంగళ	సప్తమి	ఉ8.15గం.వ
తేది 3	బుధ	అష్టమి	ఉ10.16గం.వ
తేది 4	గురు	నవమి	ప12.15గం.వ
తేది 5	శుక్ర	దశమి	ప 2.00గం.వ

స్వయంపాకుల శ్రీనివాసులు, ఎం.ఏ.



తుల

(చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3పాదాలు)

ఆర్థికంగా పరిస్థితి కొంత కష్టంగానే ఉంటుంది. శుభకార్య ప్రయత్నాలుగాని. ఆర్థికాభివృద్ధికి చేసే నూతన ప్రయత్నాలుగాని అంతగా ఫలించవు. బంధువర్గ అనారోగ్య వార్తలు వింటారు. విధి నిర్వహణ సుఖంగా ఉండదు. అధికారుల వత్తిడి, రాజకీయంగా మంచి పోటీ ఉంటుంది. అనుకున్న పనులకు ఆటంకాలు వస్తాయి. వారాంతం నుండి మార్పుంటుంది.



వృశ్చికం

(విశాఖ 4పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

నిర్ణయాలు సరిగా చేయలేని మనస్థితి ఉంటుంది. ఆదాయం ఖర్చులు సరిపోతుంటాయి. తండ్రివర్గ బంధువులకు అనారోగ్యం ఉండటం, అధికారుల వల్ల ఇబ్బందులు పడటం జరుగుతుంది. రాజకీయ వైభవానికి ఎదురు దెబ్బలు తగులుతాయి. మీకు ఆరోగ్యం సరిగా ఉండదు. మీ కంటే స్థితి తక్కువ వారికి తగాదాలు రావచ్చు. ఉద్యోగులకు పనిభారం పెరుగుతుంది. వాణిజ్య భాగస్వామ్య అవకాశాలు లభించవచ్చును. విద్యాప్రగతి బాగుంటుంది. అనుకోని ప్రయాణాలు, ఆహ్వానాలుంటాయి. వాహన రిపేర్లుంటాయి.



ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1పాదం)

కుటుంబ వ్యవహారాలు సరిగా ఉండవు. కుటుంబ సభ్యుల అనారోగ్య ఖర్చులు పెరుగుతాయి. ఆదాయం కంటే ఖర్చులు ఎక్కువగా ఉంటాయి. అనుకున్న పనులు సరిగా జరగక ఆందోళన ఉంటుంది. సహాయపడవలసిన వాళ్ళు ముఖం చాటేస్తారు. సామాన్య ఆదాయం మాత్రం ఉంటుంది. వ్యాపార విస్తరణ, పెట్టుబడి రంగాలలో అవకాశాలు సన్నగిల్లుతాయి. అధికారవర్గ సహకారం బాగున్నా, ఉద్యోగులకు పనిభారం పెరిగిపోతుంది.



మకరం

(ఉత్తరాషాఢ 2,3,4పాదాలు, శ్రవణ, ధనిష్ట 1,2పాదాలు)

ఇక నుంచి సమస్యలు పరిష్కారానికి వస్తాయి. పెండింగ్ వ్యవహారాలు ముందుకు సాగుతాయి. ఉద్యోగ మార్పులు, చిన్న ఉద్యోగ అవకాశాలు వస్తాయి. వ్యవసాయ, వ్యాపార రంగాలలో ముందంజవేసి అవకాశాలకు ప్రయత్నిస్తారు. అనుకున్న పనులు సాధించడం ప్రారంభమవుతుంది. పలుకుబడిలో బంధుమిత్రుల సహకారంతో పనులు నెరవేరుతాయి. న్యాయపరమైన విజయాలు, రావలసిన బాకీలు పొందడం, శుభవార్తలు వినడం, శుభకార్యాలలో పాల్గొనడం జరుగుతుంది.



కుంభం

(ధనిష్ట 3,4పాదాలు, శతభిష, పూర్వాభాద్ర 1,2,3పాదాలు)

స్థిరాస్తి వ్యవహారాలలో పేచీలు రావచ్చును. వ్యవసాయ రంగాల వారికి ఇబ్బందులు, నష్టాలుంటాయి. కుటుంబ సభ్యులకు అనారోగ్య బాధలుంటాయి. ఆదాయం బాగుంటుంది. వ్యాపారం పెరుగుతుంది. పెట్టుబడులకు సదవకాశాలుంటాయి. అధికార వర్గ పలుకుబడి, వారి సహకారం బాగుంటుంది. ఉద్యోగులకు స్థానమార్పు, పనిభారం ఉంటుంది. రాజకీయవాదులకు మంచి సమయం. శుభకార్యా లలో పాల్గొనడం, కుటుంబ సౌఖ్యం బాగుంటుంది.



మీనం

(పూర్వాభాద్ర 4పాదం, ఉత్తరాభాద్ర, రేవతి)

సామాన్య ఆదాయానికి లోపం రాదు. కొద్దిగా ఆరోగ్యం లోపిస్తుంది. వ్యవసాయ, వ్యాపార రంగాలవారికి పరిస్థితి బాగుండి, ఆదాయం పెరుగుతుంది. శుభకార్యాల అనుకూలత, క్రయవిక్రయాల వల్ల లాభాలుంటాయి. రాజకీయ రంగాల వారికి ప్రాబల్యం పెరుగుతుంది. పెట్టుబడుల వల్ల ఆదాయం, అనుకున్న పనులు నెరవేరడం, బంధుమిత్రుల సహాయం కుటుంబ సౌఖ్యం ఉంటుంది.

జనవాణి

3వ పేజీ కొరవ

అమలు చేస్తున్నా వాటిని జిల్లాలోని గిరిజనులు ముఖ్యంగా యానాదులు సక్రమంగా వినియోగించుకోలేక పోతున్నారు. 90శాతం మంది గిరిజనులు ఇంకా పాత పద్ధతులలోనే బతుకుతున్నారు. గిరిజనులపై జిల్లాలోని కామాంధులు దౌష్ట్యం చేస్తూనేవున్నారు. కాని వీటిని వాళ్ళు బయటకు కూడా చెప్పుకోకుండా బతుకుతున్నారు. ఇటీవల జొన్నవాడలో గిరిజనులను తీవ్రంగా హింసించారు. ఇందుకూరుపేట కొత్తూరు గిరిజన కాలనీలో రొయ్యల గుంటల్లో దొంగతనం చేశారన్న అనుమానంతో పాశవికంగా హింసించడంతో ముగ్గురు ఆత్మహత్య చేసుకొన్నారు. ఈ సంఘటన జరిగి వారం తిరగక మునుపే అల్లూరు మండలం బీరంగుంట రొయ్యల గుంటల కాపలాదారులైన గిరిజన మహిళపై అత్యాచారం చేశారు. ఈ సంఘటనలపై జిల్లా అధికారులు స్పందించి కారకులైన వారిని శిక్షించి, బాధితులకు అండగా నిలవాలి.

నెల్లూరు — టి.వి.నారాయణ

In the court of the Senior Civil Judge , Nellore

S.Cs.No:82/2001

M/s. Shriram Chits Ltd., Nellore Represented by its Branch Manager.... Plaintiff

Vs

1. K. Srinivasa Rao and others... Defendants

To, D1 K. Srinivasa Rao, S/o. Subba Rao, Distributor, Sai Deva Enterprises, 15/205, Brindavanam, Nellore

D2 K. Satish Chandra Gupta, S/o. Subba Rao, Malini Enterprises, 15/250, Brindavanam, Nellore.

D3 K. Malaini, W/o. K.S.C.Gupta, Saideva Enterprises, 15/250, Brindavanam, Nellore.

దావా సమన్లు

పై నెంబరున వారి పైకోర్టులో [illegible] దావా మొత్తం మరియు [illegible] ఖర్చులు [illegible] దావా దాఖలు చేసి ఉన్నారు. పై కోర్టు వారు పై దావాను ఈ నోటీసు నిమిత్తం తే22.07.2002దికి వాయిదా వేసియున్నారు. ఆ రోజు ఉదయం 10.30గంటలకు పై కోర్టు వారి ముందు స్వయంగా గాని లేక వకీలు ద్వారా గాని హాజరయి [illegible] తెలుపుకోవలెను. [illegible] పై కోర్టువారు పై దావాను ఏక పక్షముగా [illegible]

వాయిదా తే22-07-2002ది

కారుమంచి ఉమాశంకర్

వాదితరపు అడ్వకేటు

రోటరీ క్లబ్‌కు తగదు

దక్షిణ కొరియా సాంస్కృతిక యాత్రకు ప్రతిభ గలవారిని ఎంపికచేసి పంపిస్తామని రోటరీ క్లబ్ ఒక దినపత్రికలో ప్రకటన చేసింది. గతంలోనూ అమెరికాకు కూడా ప్రతిభావంతులను పంపిస్తామని తమ అర్హతలతో ఇంటర్వ్యూలకు హాజరుకమ్మని కోరారు. కాని నెల్లూరు రోటరీ క్లబ్ ఆశ్రిత పక్షపాతం, బంధుప్రీతితో తమకిష్టులైన వారిని ఎంపిక చేసి పంపారు. అర్హతలగల కవులు, కళాకారులు, ఇతర రంగాలలో నిష్ణాతులను ఇంటర్వ్యూలకు పిలిచి అవమానించారు. సాంస్కృతిక మార్పిడి పేరిట పంపేవారిలో ఇష్టులను ఎంపిక చేసుకొనేందుకు, రోటరీ క్లబ్ ఇంటర్వ్యూలు నిర్వహించడం మానుకోవాలి.

నెల్లూరు — వి.ఉమాకిరణ్

డాక్టర్ వృత్తికే కళంకం

ఆత్మకూరులో పన్ను పీకించుకోను వెళ్లిన వివాహిత మహిళపై దంతవైద్యుడు రాజశేఖరరెడ్డి అమానుషంగా ప్రవర్తించి తన వృత్తికే తీరని కళంకం తెచ్చారు. డాక్టర్లపై వుండే గౌరవ భావంతో వాళ్ళు ఏం చెప్పినా చేయను రోగులు సిద్ధపడుతుంటారు. రాజశేఖరరెడ్డి చేసిన దుర్మార్గం వల్ల ఇక ప్రతి డాక్టర్‌ను, రోగి అనుమానంగా చూసే పరిస్థితి దాపురించింది. ఈ సంఘటనపై జరిగిన వాస్తవాలు విచారించకుండా నెల్లూరు జిల్లా దంత వైద్యుల సంఘం గుడ్డిగా ఆత్మకూరు డాక్టర్‌ను సమర్థించడం దారుణం. తప్పుడు డాక్టర్లను వృత్తిలో వున్నాడని సమర్థించే పనిని డాక్టర్ల సంఘాలు మానుకోవాలి.

నెల్లూరు — పి.అరుణకుమారి

దుస్థితిలో స్వతంత్ర పార్కు

సింహపురి ప్రజలు సేద తీర్చుకోవడానికి ఒక అందమైన పార్కు నెలకొల్పాలనే సదుద్దేశ్యంతో అప్పటి మునిసిపల్ ఛైర్మన్ ఎ.సి.సుబ్బారెడ్డి 1955లో ట్రంకురోడ్డులో స్వతంత్ర పార్కును ఏర్పాటు చేశారు. దీన్ని అప్పటి ముఖ్యమంత్రి బెజవాడ గోపాలరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఆ తర్వాత ఈ పార్కు దిన దిన ప్రవర్ధమానమై రకరకాల పూల చెట్లు, మధ్యలో కలర్ లైటింగ్ ఫౌంటెన్, పచ్చదనంతో పట్టణ ప్రజలకు ఎంతో ఆహ్లాదాన్ని ఇచ్చింది. కాని ప్రస్తుతం పార్కు అధోగతి పాలయ్యింది. సోమరులు, బిక్షగాళ్లు, జులాయిలు, పులి జూదానికి, గంజాయి సేవించే ఆకతాయిలకు నిలయమైపోయింది. వివేకానందరెడ్డి మునిసిపల్ ఛైర్మన్‌గావుండగా లక్ష రూపాయలు పార్కు అభివృద్ధికి ఖర్చుపెడుతున్నట్లు ప్రకటించారు. కాని చిన్న మరమ్మత్తు కూడా జరగలేదు. పట్టణ నడిబొడ్డులో, సాయిబాబా మందిరానికి వెనుకవున్న ఈ పార్కును అభివృద్ధి చేసే విషయాన్ని మునిసిపాలిటి పరిశీలించాలి.

నెల్లూరు — ఎం.విజయారావ్

50 ఏళ్ల క్రితం

3వ పేజీ కొరవ

కనపడలేదు.23తేది అతడి శవం అగాధమైన ఒక బావిలో కనుపించింది. పరీక్ష తప్పి పోయినందుకు ఆత్మహత్య చేసుకున్నాడు పాపం.

విద్యార్థి మేధస్సును, జ్ఞానాన్ని కొలువ లేని లోపభూయిష్టమైన ఈ పరీక్ష విధానానికి స్వస్తి జరిగేదెప్పుడో?

ముఖ్య వార్తలు

అదృష్ట వంతురాలు

పార్లమెంటుకు ఓడి పోతే మాత్రమేమి? మన దుర్గాబాయమ్మగారు అంతకంటె అధికమైన హోదాలోనే ఢిల్లీ వర్గాలలో చలామణి అవుతున్నది. అంతకు ముందు విషయం అటుంచి మొన్న రాయలసీమ క్షామ సహాయం ప్రధాని ఆమె ద్వారా కొంత అందించాడు. నిన్న చైనాకు భారత ప్రతినిధిగా పోయి వచ్చింది; నేడు ప్లానింగ్ కమీషన్ సభ్యురాలుగా పదవీస్వీకరించింది.

నెహ్రూజీ సుహృద్భావం వుండాలి గాని పదవుల కేమి లోటు!

పసి బాలుని అద్భుతశక్తి

జబ్బల్‌పూర్ వద్ద ఒక గ్రామంలో ఐదున్నర సంవత్సరాలు గలిగి, చదవను వ్రాయను తెలియని ఒక బాలుడు రామాయణం, మహాభారతం, భగవద్గీత, వేదాలను అప్ప జెబుతున్నాడట. తాను పూర్వ జన్మలో పూజారినని గూడా ఆ బాలుడు చెప్తున్నాడట. మావారా ఆ బాలుని అద్భుత శక్తి.

జమీన్‌రైతు

చందా

సంవత్సరానికి రూ.150లు

విద్యార్థి లోకానికి విజ్ఞాన సంపద ఈ పదసంపద

పదసంపద అనే ఈ కరదీపికను వ్రాసిన వారు విద్వాన్ పాముల సాయి ప్రసాద్. పూర్వం వీధి బడుల చదువుల నేపథ్యంలో మన పెద్దవారు విద్యార్థులలో భాషోత్పత్తిని పెంచడానికి నానార్థ శతకం, పెద్దబాలశిక్ష, శబ్దమంజరి, అమరం మొదలైనగ్రంథాలను కంఠస్థం చేయించేవారు. కాలం మారినందున ఆ విధమైన బోధన కరువై విద్యార్థులలో మాతృ భాషాధ్యయనమంటే ఒక తక్కువ భావం ఏర్పడి, స్నాతకోత్తర స్థాయికి వచ్చిన వారు గూడా తెలుగులో దోష రహితంగా ఒక వాక్యం వ్రాసే స్థితిలో లేకపోవడం దురదృష్టకరం.

భాషను శాసించేది వ్యాకరణం "వ్యాక్రియన్తే శబ్దాః అనేన ఇతి వ్యాకరణం" అంటే శబ్దాల స్వరూప స్వభావాలను ప్రకృతి ప్రత్యయ విభాగ పురస్సరంగా విశదపరచేది వ్యాకరణం.

అట్టి వ్యాకరణ నియమాలను నేడు పాటించే వారు లేరు. భాషాధ్యయనానికి వ్యాకరణం ఒక శృంఖలంగా భావించే రోజులివి. అందువల్ల శకట శేషనియమాలు, అర్ధానుస్వార నియమాలు పాటించడం మానివేశారు. విద్యార్థి కల్పతరువు, పదబంధ పారిజాతం, భాషా విషయంగా కొంత ప్రయత్నం చేసినట్లు కనబడుతుంది.

ఇట్టి దశలో పదసంపద అనే సంగ్రహ విజ్ఞానకోశాన్ని ప్రసాద్ మన ముందుంచారు. వీరి పదసంపదలో రచనా రీతిని బట్టి పరిశీలిస్తే పర్యాయ పదాలు అనే శీర్షికలో నిత్య వ్యవహారాల పదాలను తీసుకొని వాటి పర్యాయ పదాలు వివరించడం పదసంపదను పెంచుకోవడానికి సహకరిస్తుంది.

నానార్థాలు శీర్షికలోని పదాల వివరణ సమయోచిత పద ప్రయోగానికి అర్థవైచిత్రికి తోడ్పడుతుంది.

ఇక వ్యతిరేక పదాల వివరణలో నామవాచక గుణవాచకాలు ప్రాధ్యాన్యం కల్గి ఉన్నాయి.

ప్రకృతి వికృతుల విశ్లేషణలో పద సంపద పూర్వాపరాలు, స్వరూప స్వభావాలు తేట తెల్లమవుతాయి. ఇక నిత్య వ్యవహారంలోని జాతీయాలు, పలుకుబళ్లు సంస్కృతాంధ్రాలలో విడి విడిగా వివరించారు. అలాగే వ్యుత్పత్యర్థాలు, సంధులు, సమాసాలు వాక్య రచనలోని భేదాలు, వ్యానరచన నియమాలను విశ్లేషించారు. తెలుగులో లేఖలు వ్రాసే విధానం అందు అనుసరించదగిన శీర్షిక విన్యాసాలను వివరించారు.

నేటి విద్యార్థి లోకానికి తెలుగులో ఉండే వివిధ పద సంపదలను వాటి నియమాలను, పరిణామాలను, చేర్పులను, కూర్పులను తన తీర్పుతో సరళ సుందర భాషాశైలిలో గోరుముద్దల్లా అందించిన సాయిప్రసాద్ అభినందనీయులు.

గ్రంథ సమీక్ష

రచయిత
పాముల సాయిప్రసాద్
సమీక్షకుడు
డా. ఉడాలి నరసింహశాస్త్రి
ప్రతులకు: సాయిరాం ప్రచురణలు, దీపా స్టడీ సర్కిల్, బాలాజీనగర్, నెల్లూరు-2
వెల:16/-

నెల్లూరుసంగతులు

4పేజీ కొరవ

నాయకుల ప్రకటన సమాచారాన్ని తెలుసుకోను పత్రికా కార్యాలయాలను, లోకల్ టివి వార్తలపై ఆధారపడుతున్నారు. ఈ అరకొర సమాచారంతో పోలీసు ఉన్నతాధికార్లు తీసుకొనే నిర్ణయాలు విఫలమౌతున్నాయి. ఈ మధ్య నెల్లూరు రూరల్ మండలం ములుముడి గ్రామంలో పాత కక్షల మూలంగా పెద్ద గొడవలు చెలరేగాయి. ఎస్పీ ఆ గ్రామంలో పోలీసు ఔట్ పోస్టు ఏర్పాటు చేసి ఎప్పటి కప్పుడు జరిగే విషయాలను తెలుసుకునేందుకు స్పెషల్ బ్రాంచి సిబ్బందిని నియమించారు. కాని మళ్లీ గ్రామంలో నెల తర్వాత సూరా సాహెబ్ అనే వ్యక్తిని ప్రత్యర్థి వర్గాలు కాళ్లు నరికి గాయపర్చాయి. ఈ విషయాన్ని ముందుగా స్పెషల్ బ్రాంచి పోలీసులు పసి గట్టలేక పోయారు. అదే తీరులో అల్లూరు మండలం కొత్తకుర్రు గ్రామంలో రెండుపసారి జరిగిన ఘర్షణల విషయమై కూడా స్పెషల్ పోలీసులకు పొంతన లేదు. పోలీసు కేసు వ్యవహారమై ఏక పక్షంగా వ్యవహరించిన విషయాల్లో కూడా వారిని సమర్థిస్తునే స్పెషల్ బ్రాంచి సిబ్బంది పై అధికారులకు నివేదికలు పంపుతున్నారు.

జిల్లాలో జరిగే ముఖ్య సంఘటనలపై, పత్రికల్లో వచ్చిన వార్తలను ఉదయం పది గంటలకల్లా ఎస్పీకి ఎస్పీ సిబ్బంది ఒక ఫైల్ పెట్టాల్సి వుండగా, కొన్నింటినే పెడుతున్నట్లు తెలిసింది. పట్టణంలో రౌడీల కదలికలను సైతం వీరు తెలుసుకోలేక పోవడంతో ఒంగోలు, గుంటూరు ప్రాంతాల నుంచి వచ్చిన రౌడీలు యదేచ్ఛగా టౌన్‌లో తిరుగుతున్నారు. స్థానిక రౌడీల కదలికలు, బోగస్ కంపెనీల వ్యవహారాలను బోర్డు తిప్పేస్తే గాని వీరు తెలుసుకో లేకపోతున్నారు. స్పెషల్ బ్రాంచ్ సమాచారం ఆధారంగా పలు సంఘటనలలో ఎస్పీ సైతం ఇటీవల గందరగోళం పడిన సాదృశ్యాలున్నాయి. రాజుల కాలంలో వేగుల వ్యవస్థకు సరిసమానమైన ఈ శాఖను సంస్కరించకుంటే నష్టపోయేది పోలీసు శాఖేనని ప్రత్యేకంగా చెప్పక్కర లేదు.

నెల్లూరు రోడ్ల అభివృద్ధికి నిధులు

నెల్లూరు పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దడంలో భాగంగా, పట్టణంలోని ప్రధాన రోడ్లలో ట్రాఫిక్ తగ్గించాలనే ఉద్దేశ్యంతో పారలల్ రోడ్డును అభివృద్ధి చేయాలని మంత్రి సోమిరెడ్డి చంద్ర మోహన్‌రెడ్డి, మునిసిపల్ అధికారులను ఆదేశించారు. 22తేది కలెక్టర్ అనంతరాముతో కలసి టౌన్‌లోని శెట్టిగుంట రోడ్డు, నవాబుపేట, తడికలబజారు, ఉస్మాన్‌సాహెబ్‌పేట, స్టోన్‌హౌస్‌పేట, కోటమిట్ట, డైకస్‌రోడ్డులను ఆకస్మిక తనిఖీ చేశారు. బర్మాషెల్ గుంట నుంచి నవాబుపేట మెయిన్‌రోడ్డు వరకు 1.3కిలోమీటర్ల రోడ్డును మంత్రి పరిశీలించి రోడ్డుకు ఇరువైపులా వున్న ఆక్రమణలు తొలగించమని మునిసిపల్, రెవిన్యూ అధికారులను ఆదేశించారు. పట్టణంలో ఐదు ఇరిగేషన్ కాల్వలు పూడికతో నిండిపోయి మురికి కాల్వలుగా మారిపోవడం పట్ల మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. సర్వేపల్లి కాల్వ నుండి తడికలబజారు వరకు ఉయ్యాల కాలువను పరిశీలించి కట్టకు ఇరువైపులా రోడ్డు వేసేందుకు తగిన ఎస్టిమేట్లు తయారు చేయమని మునిసిపల్ అధికారులకు మంత్రి సలహా ఇచ్చారు. డైకస్ రోడ్డులో పనులు ఆగిపోయిన ఆధునిక జంతు వధశాల పనులను పరిశీలించిన మంత్రి మున్సిపల్ వాటా క్రింద విడుదల చేయాల్సిన ఐదు లక్షలు వెంటనే విడుదల చేయాలని మునిసిపల్ ఛైర్మన్‌ను కోరారు. నెల్లూరు టౌన్‌లో రోడ్ల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయిస్తానన్నారు. పర్యటనలో ఎమ్మెల్యే రాజేశ్వరమ్మ, మునిసిపల్ ఛైర్మన్ అనురాధ, మునిసిపల్ ఇంజనీర్ శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మునిసిపల్ రిక్విజేషన్ సమావేశాలు

మునిసిపాలిటీలోని కాంగ్రెస్, సిపిఎం కౌన్సిలర్లు కలసి జూన్ 29తేది, జూలై 1తేది రెండు రిక్విజిషన్ సమావేశాలకు నోటీసులిచ్చారు. 29తేది జరిగే సమావేశంలో మునిసిపల్ కమిషనర్‌ను అభిశంసించడం, 1తేది సమావేశంలో పెంచిన పన్నుల బడ్జెట్ స్థానే సవరించిన రివైజ్‌డ్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం అజెండాలో ముఖ్యాంశాలు. ఈ రిక్విజేషన్ నోటీసులపై ఎమ్మెల్యే వివేకానందరెడ్డి కూడా సంతకం పెట్టడం విశేషం. కాంగ్రెస్, సిపిఎం సభ్యులు రిక్విజేషన్ సమావేశాలు పెట్టడం జిల్లా కలెక్టర్, వారు చేసిన తీర్మానాలను రద్దు చేయడం రివాజుగా మారింది. వీరు చట్టాలు, నిబంధన ప్రకారం సమావేశాలు పెడుతున్నామంటున్నారు. ఆయన కూడా అదే చట్టాలననుసరించి రద్దు చేస్తున్నారు. సమావేశం పెట్టేందుకు రద్దు చేసేందుకు వీలున్న మహాఘనత వహించిన చట్టం లాగుంది మునిసిపల్ చట్టం. అందుకే నెల్లూరు మునిసిపాలిటి పాలన ఇలా దిగేడుస్తూంది.

దేవుడమ్మ

4వ పేజీ కొరవ

25వేలు తీసుకొంది. భార్యాభర్తలను పూజలో కూర్చోబెట్టి తెలివిగా తన శిష్యుల ద్వారా పూజగదిలోకి రెండు బిందెలు తెప్పించి పెట్టింది. నిత్యం పూజలయ్యాక మూడు వారాల తర్వాత ఈ బిందెలను తెరచిచూడమని సలహా యిచ్చింది. అమాయక దంపతులు మంగళవారం బిందెల మూతలు పగులగొట్టి చూసి వాటిలో చెత్తాచెదారం వుండడంతో బావురుమన్నారు. బుధవారం ధైర్యం చేసి ఆరవ పట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గూడూరుకు సమీపంలోని వెంకన్నపాళెంలో నిరుపేద కుటుంబంలో పుట్టిన దేవుడమ్మ అసలు పేరు సుభాషిణికి, రాపూరు మండలం గోనుపల్లికి చెందిన ఓ వ్యక్తితో ఈమెకు వివాహమయ్యింది. కొంత కాలానికి భర్తతో విడిపోయిన సుభాషిణి, దేవుడమ్మగా అమాయకులను ముంచే కార్యక్రమం మొదలు పెట్టింది. గూడూరు, నెల్లూరు పట్టణాల్లో లక్షలాది రూపాయల స్థిరాస్తులు సంపాదించిన ఈమె ఈ మధ్య కారులో గ్రామాలకు వెళ్తూ తన టక్కు, టమార గజకోర్ణ విద్య ప్రదర్శిస్తూంది. దేవాలయం నిర్మాణం పేరిట పెద్ద మొత్తాలు సైతం వసూలు చేసింది. రెండు నెలల క్రితం జ్యోతినగర్‌కు చెందిన ఒక మహిళ దేవుడమ్మ దగ్గరకు ప్రశ్న చెప్పించుకోను వెళ్లి ఆమె భయంకర ప్రవర్తనకు అక్కడికక్కడే గుండెపోటుతో మరణించింది. ఈ విషయమై ఏప్రిల్ 12తేది జమీన్‌రైతులో వివరంగా వ్రాసినా పోలీసులు లంచాలు తిని ఆమె జోలికి వెళ్లలేదు.

కనీసం ఈ లంకె బిందెల కేసులో అయినా పోలీసులు నిక్కచ్చిగా వ్యవహరిస్తే దేవుడమ్మను జైల్లో పెట్టొచ్చు.

సరస్వతి


4వ పేజీ కొరవ

ఎంత తక్కువనుకొన్నా ఏడు వేల రూపాయలు ఖర్చవుతుంది. పేరున్న కొన్ని స్కూళ్లలో అయితే పది వేల పైమాటే. మధ్యస్థాయి ఇంగ్లీషు మీడియం స్కూళ్లలో అప్లికేషన్ ఫీజు పేరిట 50రూపాయలు, రిజిస్ట్రేషన్ ఫీజు పేరిట వంద రూపాయలు, అడ్మిషన్ ఫీజు పేరిట నాలుగువేలు, మెయింటినెన్స్ ఫీజు వెయ్యి రూపాయలు, లెబ్రరీ ఫీజు 200, ప్లేగ్రౌండ్ ఫీజు 100, ఆడియో విజువల్ ఫీజు 200, నెలసరి ఫీజు 300, స్పెషల్ ఫీజు 700, కంప్యూటర్ ఫీజు 300, పుస్తకాలకు 500, బెల్ట్ 20, గుర్తింపు కార్డుకు 40 రూపాయలుగా చేరే సమయంలో వసూలు చేస్తున్నారు. ఆ తర్వాత నెలసరి ఫీజు కట్టాలి. ఇంత వసూలు చేస్తున్నా ఈ పాఠశాలల్లో కనీస వసతులు కల్పించడం లేదు. అర్హత గల ఉపాధ్యాయులను నియమించకుండా టెన్త్, ఇంటర్ పాస్ అయిన వారితో క్లాసులు లాగించేస్తున్నారు. ప్రకటనల మోజు, భవిష్యత్తులో పోటీలను తలచుకొని విద్యార్థుల తల్లి తండ్రులు తమ శక్తికి మించి బిడ్డల చదువులకు పెట్టుబడులు పెడుతున్నారు. విద్యాశాఖాధికారులు, విద్యా సంస్థల అధిపతుల సహకారంతో చదువు 'కొనే' పరిస్థితులు కొనసాగిపోతూనే వున్నాయి.

చిత్రసమీక్ష

9వ పేజీ కొరవ

వారిద్దరి మధ్య ప్రేమ మొలకెత్తటం, మొక్కలా ఎదగడం, మానై గట్టి పడటం, ప్రేమికుల పాటలు, ఆటలు ఈ దృశ్యాలన్నీ సరదాగా సందడి చేస్తాయి, నన్నే పెళ్ళి చేసుకోవాలని రఘు, జానకిని బాధించటం, అతని దూకుడును జానకి ధైర్యంతో ఎదుర్కోవటం, రఘు, వెంకట్‌ల మధ్య సాగిన ఫైట్లు, ఆకట్టుకుంటాయి. ప్రతి సన్నివేశంలో దర్శకుడు తేజ కనిపిస్తాడు. ఈ దృశ్యాలను ఆకర్షణీయంగా చిత్రీకరించిన సమీర్ రెడ్డి కెమేరాలో మంచి తేజం కనిపిస్తుంది.



నెల్లూరులోని రేబాల వారి వీధిలోని చిన్న పిల్లల ఆస్పత్రిని తనిఖీ చేస్తున్న జిల్లా కలెక్టర్ అనంతరాము

దర్శకుని తేజం చిత్రమంతా కనిపిస్తుంది. దర్శకుడు తేజ, చిత్రాన్ని కాంతి పుంజంగా తీర్చాడు. తేజ ఈ "జయం" చిత్రంతో మరో విజయం సాధించాడు. సదా అందచందాల్లోని తేజస్సు ఆనందపరిచింది. ఆమె నటనలోని తేజం అందరినీ అలరించింది. నితిన్ నూనూగు మీసాల నూత్నయవ్వనంలోని తేజం మంచి నటకుని దర్శనమైంది. దివంగత ప్రముఖ దర్శకుడు టి.కృష్ణ కుమారుడు గోపిచంద్ తేజం కండబలంతో పాటు నటనా బలం నిరూపించుకుంది. పట్నాయక్ సంగీత స్వరాల్లోని తేజం పాటలను తేజోవంతం చేసింది.

శ్రీమతియాత్ర

9వ పేజీ కొరవ

ప్రతిభ గల కస్తూరి ఇటీవల అమెరికా వైమానికదళంలో డాక్టర్‌గా పనిచేస్తున్న కుమార్‌ను పెళ్లి చేసుకొంది. ఇండియాను వదలి వెళ్లాలంటే బాధగా వున్నట్లు కస్తూరి చెప్పింది.

సినిమా

9వ పేజీ కొరవ

ఇంద్రలో అన్ని పాటలకు మణిశర్మ సంగీతం కూర్చారు. అదనపు ఆకర్షణ కోసం పట్నాయక్ సంగీతం కూర్చిన పాట చిరంజీవికి కూడా నచ్చిందట. తెలుగులో సంగీత దర్శకత్వపరంగా ఇదో కొత్త ఒరవడి.

హుస్సేన్ కుంచెకు మాడల్‌గా టాబు

ప్రఖ్యాత చిత్రకారుడు ఎం.ఎఫ్. హుస్సేన్, మాధురీదీక్షిత్‌తో గజగామిని చిత్రం తీసినప్పుడు నిత్యం వార్తలకెక్కారు. ఇప్పుడు హుస్సేన్ తీస్తున్న తాజా చిత్రంలో నటిస్తున్న టాబు వార్తల్లోకెక్కుతూంది. టాబు అందాలను సజీవంగా నిలబెట్టి చిత్రీకరిస్తానని ఎం.ఎఫ్.హుస్సేన్ చెప్పడంతో టాబు ఆనందానికి అవధులు లేకుండా పోయిందట. వెంటనే రెడీ అన్న ఆమెను తీసుకొని హుస్సేన్ ముంబాయి శివార్లలోని ఓ స్టూడియోకు వెళ్లారు. సుమారు రెండు గంటలకు పైగా హుస్సేన్ ఎదుట నిశ్చలంగా కూర్చొని ఫోజిచ్చిన టాబును అంతకన్నా గొప్పగా తన కుంచెతో కాన్వాసుపై ఆవిష్కరించారు.

ఆకాశహర్మ్యాలు

4వ పేజీ తొరవ

అరికట్టాల్సిన అన్ని శాఖల అధికారులు లందాలు తీసుకొని మౌనంగా వుండి పోతున్నారు. నిర్మాణంలో వున్న అపార్టు మెంటులను తీరిక చూసుకొని జిల్లా అధికారులు ఎవరైనా పరిశీలిస్తే నవాలక్ష లోపాలు బట్టబయలవుతాయి. కాని అధికారులకు అంత తీరిక ఎక్కడుంది?

అణుశక్తి ద్వారా విద్యుత్ ఉత్పత్తి

మన దేశం అణుశక్తి రంగంలో ఎంతో ప్రగతి సాధించిందని, విద్యుత్ ఉత్పాదన రంగంలో రాబోయే ఐదేళ్లలో అణుశక్తి ద్వారా పెద్ద ఎత్తున విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు భారత అణుపరిశోధనా సంస్థ ఛైర్మన్ డాక్టర్ అనిల్ కకోద్కర్ చెప్పారు. నెల్లూరీయుడు, శాస్త్రవేత్త డాక్టర్ జగదీష్ తాను స్థాపించిన నాయుడమ్మ సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆల్టర్నేటివ్స్ ద్వారా ప్రతి ఏడాది ఇచ్చే నాయుడమ్మ అవార్డును ఈసారి అనిల్ కకోద్కర్ స్వీకరించారు. ఈ సందర్భంలో తమిళనాడు కవర్‌పేటలోని ఆర్.ఎం.కె. ఇంజనీరింగ్ కాలేజీలో 22తేది జరిగిన అవార్డు ప్రదానోత్సవ సభలో అణుశక్తి ప్రణాళికలు వివరించారు. అవార్డు గతంలో స్వీకరించిన వారి వివరాలను, నాయుడమ్మతో తనకు గల పరిచయాన్ని డాక్టర్ జగదీష్ వివరించారు. సభకు ఆర్ఎన్. మునిరత్నం అధ్యక్షత వహించారు. కాస్టెడ్ వైజ్ఞానిక కార్యదర్శి త్యాగరాజన్, కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ఆర్.జయతీర్థరావు, జ్యోతినాయుడు తదితరులు సభలో పాల్గొన్నారు.

సంగీత, నృత్య పాఠశాల దరఖాస్తులు

నెల్లూరులోని ప్రభుత్వ సంగీత, నృత్య పాఠశాలలో ఈ యేడాది ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. గాత్రం, వయోలిన్, మృదంగం సర్టిఫికేట్ కోర్సులలో చేరదలచుకున్నవారు తనను సంప్రదించమంటున్నారు ప్రిన్సిపాల్ జి.అన్నాజీరావు.

పోతన జయంతి సభ

నెల్లూరు వర్ధమాన సమాజం జూలై 4తేది పోతన జయంతి సభను టౌన్ హాల్‌లో ఏర్పాటు చేస్తుంది. జడ్పర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆంధ్రోపన్యాసకులు డాక్టర్ పొద్దుటూరి ఎల్లారెడ్డి పోతన భాగవతం - వామనావతారం అనే అంశంపై మాట్లాడుతారు. అనంతరం వక్తను సభాపోషకులు దొడ్ల శ్రీనివాసులురెడ్డి సన్మానిస్తారని నిర్వాహకులు చెప్పారు.

ఉచిత శిక్షణ

డ్రాయింగ్, పైలరింగ్ పరీక్షలకు హాజరయ్యే వారికి బాలాజీనగర్‌లోని స్కిల్ ఇన్‌స్టిట్యూట్ ఉచిత శిక్షణనిస్తోంది. గతంలో ఈ స్కూల్‌లో శిక్షణ పొందిన పలువురు విద్యార్థులు డ్రాయింగ్ లోయర్, హయ్యర్ పరీక్షలు పాసయ్యారట. ఆసక్తిగల వారు స్కిల్ ఇన్‌స్టిట్యూట్, ప్రోగ్రెస్ స్కూల్, బాలాజీ నగర్, నెల్లూరు -2 చిరునామాకు పోస్టు కార్డు వ్రాయమంటున్నారు సంస్థ డైరక్టర్ మల్లికార్జునబాబు.

రోటరీ శ్మశానవాటికకు సహకరించండి

నెల్లూరు పెన్నానదిలో రోటరీ క్లబ్ నిర్మిస్తున్న అత్యాధునిక శ్మశాన వాటిక ప్రాజెక్ట్ నిర్మాణానికి పదాస్యులు సహకరించాలని క్లబ్ అధ్యక్షుడు సి.నరసారెడ్డి కోరారు. 25తేది రోటరీ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రోటరీ క్లబ్ స్వర్ణోత్సవాన్ని పురస్కరించుకొని నెల్లూరు ప్రజలకు శాశ్వతమైన ఉపయోగకరమైన ప్రాజెక్ట్ చేయాలనే సంకల్పంతో ఈ ప్రాజెక్ట్‌ను చేపట్టాం. మునిసిపాలిటీ పెన్నానదిలో రెండు ఎకరాల స్థలం ఇచ్చింది. ఈ స్థలాన్ని మట్టితో నింపి చుట్టూ రాతిగోడ రివిట్‌మెంట్ పనులు చేస్తున్నాం. దాతలు పూండ్ల వెంకురెడ్డి పదిలక్షలు, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి 8లక్షలు, యం.జి.బ్రదర్స్ గంగాధర్ లక్ష రూపాయలిచ్చారు. చేయాల్సిన పనుల్లో దహన వాటికల నిర్మాణం, నీళ్ల షవర్, గ్యాలరీ, కర్మ క్రతువుల మండపాలు, బాత్‌రూంలు, అస్థికలు భద్రపరచు లాకర్లు, మృతదేహాల మార్చురీ, శ్మశాన శకటం, లోపల కాంపౌండ్‌వాల్ నిర్మించాల్సి వుందన్నారు. వీటికి కోటి రూపాయల ఖర్చు చేయాల్సి వున్నందున దాతలు సహకరించాలన్నారు. రెండవ దశలో ఎలక్ట్రానిక్ క్రిమిటోరియం నిర్మించాలన్నది తమ లక్ష్యమని నరసారెడ్డి వివరించారు.

అంబానీ

2వ పేజీ కొరవ

ఈ సభలో, కలాం ప్రసంగం మొదలు పెట్టగానే ముఖ్యమంత్రి, జూనియర్ అంబానీలిద్దరూ చల్లగా వేదిక దిగి, పది హేను నిమిషాలు ప్రక్క గదిలో రహస్య మంతనాలాడి వచ్చారు. ఇది జరిగిన వారం లోపల అంబానీ అనారోగ్యం పాలు కావడంతో తనకు వారిచ్చిన హామీలు, తమ ఒప్పందాలు ఎక్కడ వికటిస్తాయోనని భయపడినట్లున్నాడు ముఖ్యమంత్రి. వారి ప్రాజెక్ట్ అనుమతులన్నీ పూర్తి అయిపోయాయి; వెనక్కు తీసుకోవడానికి వీలు లేదు; అంబానీ ఏ మాటా తన కుమారులకు చెప్పకుండా దాటుకుంటే తన కొంప కొల్లేరు అవుతుందని హడలి పోయినట్లున్నాడు పాపం చంద్రబాబు.

కృతజ్ఞతలు




శ్రీ శ్రీ శ్రీ ఆనం వెంకటరెడ్డి గారు
మాజీమంత్రివర్యులు

చదివిన చదువుకు సార్థకతను కూర్చి, శుష్కిస్తోన్న వికాసానికి తోడ్పడే ఆదర్శవంతమైన అధ్యాపక వృత్తిలో నిలిపి, ఇందుమించు ఒక శతాబ్దికాలంగా జగద్విఖ్యాతితో సరస్వతీ నిలయమని కీర్తి ప్రతిష్ఠలందుకొన్న వి.ఆర్.కళాశాలలో ఆ చదువుల తల్లి సేవకు నోచుకొనే మహా భాగ్యాన్ని ప్రసాదించిన ప్రాతఃస్మరణీయులు, కరుణా సముద్రులు, ప్రణాదంధులు, యశఃకాయులు, పూజనీయులు

ఆనం వెంకటరెడ్డి గారికి

నా నమఃసుమాంజలి.



శ్రీ ఆనం వివేకానందరెడ్డి గారు
కాసుసభ్యులు, నెల్లూరు
సెక్రటరీ & కరస్పాండెంట్
V.R.కాలేజ్, నెల్లూరు



శ్రీ ఆనం రామనారాయణరెడ్డి గారు
కాసుసభ్యులు, రాపూరు
అధ్యక్షులు
V.R.కాలేజ్, నెల్లూరు

అనూన్న చైతన్యంతో విప్లవాత్మకంగా అభ్యుదయ పథంలో కొనసాగుతున్న ఆర్థిక సామాజిక సాంకేతిక విద్యారంగంలో విద్యార్థుల పురోభివృద్ధికి చేయూతనిస్తూ, వారి హృదయాలలో ప్రజల మనస్సులలో తమ సేవాతత్పరతను, మంచితనాన్ని సుస్థిరం చేసికొన్న వి.ఆర్.కళాశాల పాలకవర్గ ప్రముఖులు

శ్రీ ఆనం వివేకానందరెడ్డి గారికి,

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి గారికి

అభినందనములర్పిస్తున్నాను. నా విధి నిర్వహణలో సహాయ సంపత్తినందించిన వి.ఆర్.కళాశాల కమిటీకి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి, పూర్వ, ప్రస్తుత విద్యార్థినీ విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, నెల్లూరు జిల్లా క్రీడాకారులకు, క్రీడా విద్య అధ్యాపకులకు, శ్రీ వెంకటేశ్వరా విద్యాలయ పాలక మండలికి, అధ్యాపకులకు, అధ్యాపకేతర సిబ్బందికి, పాత్రికేయులకు, వివిధ ప్రభుత్వ శాఖలకు, శ్రేయోభిలాషులకు, పదవీ విరమణ సందర్భమున

నా హృదయ పూర్వక కృతజ్ఞతలు.

డా॥ డి.గోపాలకృష్ణమూర్తి
ప్రిన్సిపాల్, వి.ఆర్.కళాశాల, నెల్లూరు


శుభాకాంక్షలు

మాకు అత్యంత ఆప్తులు

గౌ॥ శ్రీ నెల్లూరు చంద్రశేఖరరెడ్డి గారు

టీచరు, వ్యవేరు(.U.P.స్కూలు), బుచ్చిమండలం
30.6.02 తేది పదవీ విరమణ చేయు సందర్భంగా వారికి మా శుభాకాంక్షలు తెలుపుతూ-

N.S.R. ఆంజనేయులు
H.M. చెన్నూరు, దగదర్తి (మండలం)



శ్రీ వెంగమాంబ పేరంటాలు దేవస్థానము

నట్టవాడ, దుత్తలూరు మండలం, నెల్లూరు జిల్లా. ఫోన్: 08629 - 42636

బ్రహ్మోత్సవములు

30.06.2002	ఆదివారం	నిలుపుట, సంతానములేనివారు వరపడుట
01.07.2002	సోమవారం	గ్రామ ఉత్సవము
02.07.2002	మంగళవారం	గ్రామ ఉత్సవము
03.07.2002	బుధవారము	పగలు: పసుపు, కుంకుమ ఉత్సవము రాత్రి పెద్ద ఉత్సవము, నాటకము, హరికథలు, బుర్రకథ, పాటకచ్చేరి మొదలగునవి
04.07.2002	గురువారం	బండ్లు, పొంగళ్లు, ఎడ్ల పందెపు బండలాగుట

ధర్మకర్తలు

పచ్చవ తిరుపతినాయుడు, పచ్చవ వెంకటేశ్వర్లు, పచ్చవ వెంగయ్య, తుమ్మల వెంగయ్య చౌదరి

వేమూరు ముసలయ్య
వ్యవస్థాపక వార్షిక ప్రధాన ధర్మకర్త

పి.అంజయ్య
కార్యనిర్వహణాధికారి
దేవాదాయ ధర్మాదాయశాఖ

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press. Ph: 091-861-327354, Offset Printing at Zaminryot Press, Nellore.